సంపుటం 11 సంచిక 284

స్థాపితం 1925 రిజిష్టరు నం 45

గోలకొండపత్రిక

26-10-1958 హైద్రాబాద్ ఆదివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు
7 నయాపైసలు

నెహ్రూను చూడగోరి అరెస్టయిన వ్యక్తి

హైదరాబాదు, అక్టో 25: నేటి మధ్యాహ్నం నెహ్రూను చూడాలని కోరుతూ ఆబిడ్ సర్కిల్ వద్ద రోడ్డుపై కూర్చున్న కరణ్ సింగ్ (25) అనే నిజాం ప్యాలస్ పరివారాని పోలీసులు అరెస్టు చేశారు. కరణ్ సింగ్ వద్ద పెద్దబాంబులో కత్తి ఉన్నది. బ్రాగి ఉన్నాడు. అతనిని పోలీసులు తొలగించిన తరువాత ప్రధాని కారు సాఫీగా వెళ్ళిపోయింది. నగరపోలీసు చట్టం 70 వ సెక్షన్ క్రింద అతనిపై కేసు పెట్టారు.

కాంగ్రెసు మహాసభల అధ్యక్షులకు, కార్యదర్శులకు
మం అభివాదాలు. ధర్మ ... కోరుతు.

జి. పుల్లారెడ్డి
నేతిమిఠాయి వ్యాపారము
హెడ్ఆఫీసు:- కర్నూలు.
బ్రాంచి: స్టేషన్‌రోడ్, ఆబిడ్ సర్కిల్- హైద్రాబాదు.
Raj

దేశసమస్యల్ని ఎదుర్కొలేనివారు కాంగ్రెస్‌నుండి వైదొలగాలి

ఆవిధంగా కొత్తవారికి అవకాశ మివ్వాలని ప్రధాని నెహ్రూవిజ్ఞప్తి



ఎ. ఐ. సి. సి సమావేశంలో శ్రీ ఢేబర్ ప్రసంగిస్తున్నప్పటి చిత్రం.

తృతీయ ప్రణాళిక విషయమై సడలింపు ప్రస్తావన ప్రమాద కరమని హెచ్చరిక

(మా స్టాఫ్ విలేఖరి) ప్రకాశంనగర్, అక్టో 25

దేశాన్ని ఎదుర్కొంటున్న కఠిన సమస్యల పరిష్కారానికి కలసిరాని కాంగ్రెసువాదులు కాంగ్రెసునువీడి, అవిధంగా కొత్తవారికి అవకాశమివ్వాలని, సోషలిస్టు సమాజాన్ని స్థాపించడానికి దీక్ష వహించిన యీ మహాసంస్థ ఆశయాలు నెరవేరడానికి దోహదం చేయాలని ప్రధాని నెహ్రూ నేడు కోరారు. గ్రూపుల్ని స్వార్థ ప్రయోజనాలకు నెలకొల్పడం, ఆ తరువాత పదవులకై తగవులాడటం విచారకరమనీ సంస్థ అస్థాయికిదిగజారితే ప్రజలు మరో పార్టీని వరించ వచ్చునని నెహ్రూ సూచించారు.

ధైర్యంతో సమస్యల్ని ఎదుర్కోడం సంస్థకు పరీక్షవంటిదనీ, కాంగ్రెసు లోగడ ఈ పరీక్షకు గురైనదనీ యిక ముందుకూడ అలా కావాలన్నారు.

నేటి సాయింత్రం ఎ.ఐ.సి.సి. సమావేశంలో కాంగ్రెసు వ్యవస్థకు సంబంధించిన తీర్మానంపై ప్రసంగిస్తున్న శ్రీ నెహ్రూ మూడో ప్రణాళికాకాలంలో అంత పట్టుదలతో పని చేయక మొదటి రెండు ప్రణాళికలూ సాధించిన కృషి కి కట్టుదిట్టం చేసుకొంటే చాలునని ఉదయం ఎ.ఐ.సి.సి. రహస్య సమావేశంలో ఒక సభ్యుడు చేసిన సూచనను ప్రస్తావించి "యిది చాల ప్రమాదకరమైన అభిప్రాయం, అలా నడలిస్తే ప్రమాదంలో పడతాం" అని హెచ్చరించారు.

ఒక పనిలో నిమగ్నమైన తరువాత సడలించుకోడం గురించి ఆలోచించడం అవివేకమన్నారు. ఆ ప్రయత్నాలను నిరోధించడమంటే ప్లానింగ్‌కు స్వస్తి చెప్పడమే అవుతుంది. మొత్తం దేశాభివృద్ధికి ప్లానింగ్ అవసరం. అందువలన ఇప్పటినుండే తృతీయ, చతుర్థ పంచవర్ష ప్రణాళికలు, శిక్షితులైన సాంకేతిక నిపుణుల్ని గురించి ఆలోచించాలి.

కాంగ్రెసువాదులు యీవిషయమై ఎదురవుతున్న యిబ్బందుల్ని ప్రజలకు చెప్పాలి. ఒకోసారి సంస్థ తప్పుడు దారిలో పడుతుంది. దాన్ని సరిచేయాలి. మండలి కాంగ్రెసు సంఘాలు యిందుకు చాల దోహదం చేస్తున్నవి.

దేశ పురోభివృద్ధికి కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకులలో చాల కృషిజరుగుతున్నది. అయితే యీ బ్లాకులలో లోపాలులేకపోలేదు. అవి సరిగా పని చేయడం లేదని తీవ్రంగా విమర్శించబడుతున్నదికూడ.

సహకార సంఘాలు

భారత దేశాలకు- ముఖ్యంగా గ్రామాల అభివృద్ధికి- అన్నిరంగాలలో చిన్న సహకార సంఘాలు ఏర్పాటుచేయబడటం అవసరమని ప్రధాని నెహ్రూ అన్నారు. వీటిలో అధికారుల ప్రభావం తక్కువగా ఉండాలి. ప్రస్తుత సహకార శాసనాలు సక్రమంగా లేవనీ, వీటిని మార్చాలనీ నెహ్రూ అన్నారు. సెక్యూరిటీ యివ్వగల ధనికులకు యివి ఉద్దేశించబడలేదన్నారు. అందువలన వీరలకు ఉపయోగపడే మార్పులవసరమన్నారు.

పండిట్ పంత్ ప్రసంగం

కేంద్ర హోంమంత్రి శ్రీ గోవిందవల్లభపంత్ అంతకుముందు కాంగ్రెస్ వ్యవస్థకు సంబంధించిన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కాంగ్రెసు వాదులలో నిస్పృహ కనిపిస్తున్నదనీ, కాని అది అనవసరమనీ అన్నారు. సమస్యల్ని ధైర్యంగా ఎదుర్కొవాలన్నారు. కొత్తవ్యవస్థను నెలకొల్పే బాధ్యత ఈ మహాసంస్థపై పడిందన్నారు. సేవాత్యాగభావాలతో పని చేయకుంటే చెప్పుకోతగ్గ ఫలితాలు కలగవన్నారు.

మండలిస్థాయిలో కాంగ్రెసు కమిటీలను బలపర్చాలన్నారు. కాంగ్రెస్ వాదులు గ్రూపు వైషమ్యాలతోవ్యవహరించరాదన్నారు.

సేట్ గోవిందదాస్ (ఎం పి)తీర్మానాన్ని బలపరిచారు. శ్రీ రహమాన్ (బొంబాయి), శ్రీ అల్లురాయ్ శాస్త్రి (యు.పి) కూడ ప్రసంగించారు.

ఎ.ఐ.సి.సి. రహస్య సమావేశం రేపు ఉదయం 11 గంటలకు జరుగుతుంది, సాయింత్రం 3 గంటలకు బహిరంగ సమావేశం జరుగుతుంది. అప్పుడు తిరిగి యీ తీర్మానముపై చర్చ జరుగుతుంది.

ఈతీర్మానం దేశమంతటా మండలి కాంగ్రెసు కమిటీల అభివృద్ధిపట్ల హర్షం వెలిబుచ్చుతూ యీ విషయమై గైకొనబడే ప్రతి చర్యలోనూ సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణ ఆశయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని పేర్కొన్నది. ప్రజా సహకారాన్ని పూర్తిగా పొందాలనీ, వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి దోహదం చేయాలనీ పేర్కొన బడింది. కుటీర పరిశ్రమలు, సమాజాభివృద్ధి పనుల్ని ప్రోత్సహించాలనీ కూడ పేర్కొన బడింది.

తృతీయ పంచవర్ష ప్రణాళికను రూపొందించడంలో విస్తృతమయిన సూచనలతో ఒక నోట్ ఎ. ఐ. సి. సి. సభ్యులకు అందజేయబడింది. దానిపై నేటి ఉదయం ఎ-ఐ-సి-సి రహస్య సమావేశంలో చర్చ జరిగింది. రేపటి ముగింపు సమావేశంలో అనధికార తీర్మానాలు చర్చకు వస్తాయి.

నేటి ఎ.ఐ.సి.సి సమావేశానికి రక్షణమంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ కూడ హాజరైనారు.

లాంచి ప్రమాదంలో 25 గురి దుర్మరణం

రాజమండ్రివద్ద గోదావరి నదిలో సంఘటన

రాజమండ్రి, అక్టో 25

నిన్న సాయింత్రం గోదావరి నదిలో ఒక మోటార్ లాంచి మునిగిపోగా అందున్నవారిలో 25 గురు చనిపోయారు. వీరిలో ఎక్కువమంది స్త్రీలు, పిల్లలు.

ఈ లోటు రాజమండ్రినుండి పోలవరంకు బయలుదేరి నాల్గు మైళ్ళు వెళ్లే సరికి యీ ప్రమాదం సంభవించినది.

లాంచి సిబ్బందివారు ఈత వలన ఒడ్డుకు చేరుకొన్నారు.

వరదలకు ముగ్గురి మృతి

విశాఖపట్నం, అక్టో 25: ఇటీవల అధికవర్షాలకు పట్టణం సగభాగం మునిగిపోయిన సందర్భంగా రేవు ప్రాంతంలో మూడు మృతదేహాలు కనిపించినవి. యలమంచిలి రైల్వేస్టేషన్ యిప్పటికీ నీటిమునిగి ఉంది.



నిన్న ఎ.ఐ.సి.సి. సమావేశం సందర్భంగా వేదికపై ప్రధాని నెహ్రూ, కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ ఢేబర్‌తో ఏదో విషయమై సంప్రతిస్తున్నప్పటి ఫొటో.

జోర్డాన్‌నుండి బ్రిటిష్ సైన్యం ఉపసంహరణ

చాల వరకూ పూర్తయినది

అమ్మన్, అక్టో 25

జోర్డాన్‌లోని బ్రిటిష్ సైన్యంలో అధికభాగం నేడు సైప్రస్‌కు బయలుదేరింది. 2000 మంది పారాటూపర్స్‌ను విమానంలో తరలించేపని బుధవారంనాటికి పూర్తవుతుందని నమ్మబడుతున్నది.

ఇరాక్‌లో సంఘటనల అనంతరం హుసేన్‌రాజు కోరికపై బ్రిటిష్ సైన్యం జోర్డాన్‌కు వచ్చింది.

లెబనాన్‌లో అమెరికా సైన్యం

బీరుట్, అక్టో 25: లెబనాన్‌లోని అమెరికా సైన్యంలో చివరి పటాలం కూడ నేడు అమెరికాకు బయలుదేరి వెళ్ళిపోయింది.

దీనితో గత జూలైలో లెబనాన్ పూర్వ ప్రభుత్వ కోరికపై వచ్చిన అమెరికా సైన్యం ఉపసంహరణ కార్యక్రమం పూర్తయింది.

జమ్ము - కాశ్మీరుకు అదనపు బ్లాకులు

వ్యవసాయోత్పత్తి హెచ్చింపుకై కేటాయింపు

న్యూఢిల్లీ, అక్టో 25

జమ్ము కాశ్మీరు రాష్ట్రానికి అదనముగా ఆరు పూర్వాభివృద్ధి బ్లాకులను కేటాయించారు.

వ్యవసాయోత్పత్తికి చాలాప్రాముఖ్యము ఉండి గనుక పూర్వాభివృద్ధి కాలంలో ఈబ్లాకులలో ప్రతిఒక్కదానికీ. కనీసం ఒక బ్లాకు అభివృద్ధి అధికారి, ఒకఎక్స్టెన్షను ఆఫీసరు, అయిదుగురు గ్రామ సేవకులతో కూడిన సుశిక్షితమైన సిబ్బందిని సమకూర్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం అయింది. తగినంతమంది సుశిక్షితమైన సిబ్బంది లభించనిపక్షంలో ఈ కార్యక్రమాన్ని అంచెలవారీగా కొనసాగించవలసిందని ఆదేశించడం అయినది.

ఈబ్లాకులను ప్రథమదశ బ్లాకులుగా ప్రారంభించినపుడు పూర్తి సిబ్బందిని నియమించడం అవుతుంది. —....

పాకిస్తాను అధ్యక్షునిచే సలహాసంఘం రద్దు

కరాచీ, అక్టోబర్

గతవారంలో తాను ఏర్పాటుచేసిన సలహాసంఘాన్ని పాకిస్తాన్ అధ్యక్షుడు రద్దుచేశారు. నిన్న అధ్యక్షుడు ఏర్పాటు చేసిన 12 గురు సభ్యులుగల మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఆ సలహాసంఘ విధుల్ని మంత్రివర్గం నిర్వహిస్తుంది.

జనరల్ అయూబ్‌ఖాన్ ప్రధానిగా ప్రమాణ స్వీకారంచేసిన తరువాత కూడ పాకిస్తాన్ చీఫ్ మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్‌గానూ, సర్వసేనానిగానూ ఉంటారు మిగిలినవారు "మంత్రులు"గా పనిచేస్తారు.

మన ఆహారోత్పత్తిని రెట్టింపు చేయాలి

ఎ. ఐ. సి. సి. చే తీర్మాన ఆమోదం: యీ సమస్యల పరిశీలనకు కమిటీ నియామకం

(మా స్టాఫ్ విలేఖరి) ప్రకాశంనగర్, అక్టో 25

ఆహారోత్పత్తిని రెట్టింపుచేయడానికి అన్నివిధాలయిన చర్యలనూ గైకొనవలసిన ఆవశ్యకతను వివరిస్తూ పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కయిరాన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని నేటి సాయంత్రం అఖిల భారత కాంగ్రెసు కమిటీ ఆమోదించింది.

భూసంస్కరణలతో సహా వ్యవసాయోత్పత్తిలోని అన్ని అంశాలనూ పరిశీలించి వచ్చే జనవరిలో నాగపూరులో జరిగే కాంగ్రెసు మహాసభకులో తగు తగుప్రతిపాదనలు చేయడానికి 15 గురుసభ్యులుగలఒకకమిటీనికాంగ్రెసు అధ్యక్షుడు నియమించాలని కోరే మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం సవరణను ఎ-ఐ-సి-సి ఏకగ్రీవముగా ఆమోదించింది.

ఆహారోత్పత్తి సమస్య జాతీయమైనదనీ, దాన్ని పార్టీ ప్రాతిపదికపైనాక అన్ని పార్టీలు, అన్ని వర్గాల సహకారంతో పరిష్కరించాలని శ్రీ కైరాన్ తీర్మానం కోరుతున్నది. ఈ సమస్యను మొత్తం భారతదేశమంతా ఒక్కటే అనే దృష్టితో పరిశీలించాలి. తిండిగింజల్ని సద్వినియోగం చేయడంలో అవరోధమయ్యే సంఘ విద్రోహక కార్యకలాపాల్ని అణచివేయాలని కూడ ఆ తీర్మానంలో పేర్కొనబడింది. ఇటీవల దేశంలో కొన్ని ప్రాంతాలలో తిండిగింజల ధరలు పెరగడం కృత్రిమమైనదనీ, అధికలాభాల్ని గుంజాలనే వారి సంఘవిద్రోహక చర్యల్ని నిరోధించే బాధ్యతను ప్రభుత్వానికే విడువక ప్రజాభిప్రాయాన్నికూడ యిందుకు సమీకరించాలని యీ తీర్మానంలో పేర్కొనబడింది.

సర్దార్ ప్రతాప్‌సింగ్ కయిరాన్ యీ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ దేశం ఆహార విషయంలో స్వయంసమృద్ధిని సాధించనంతకాలం యితర రంగాల్లో అభివృద్ధిఅనేది ఉండదన్నారు. ఎకరానికి పండేపంటను అధికంచేయడానికి చాల అవకాశం ఉందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తీర్మానాన్ని బలపరుస్తూ వ్యవసాయక దేశమైన ఇండియా తన అవసరాలకు ఇంకా తిండిగింజల్ని దిగుమతి చేసుకొంటుండడం సిగ్గుచేటు అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే వచ్చేమూడు నాలు సంవత్సరాలలో ఉత్పత్తి రెట్టింపు కాగలదన్నారు. ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో ఎకరానికే లభిస్తున్నపంట మిగిలిన రాష్ట్రాలలోకంటె సుమారు రెట్టింపు ఉన్నదన్నారు ఇతర రాష్ట్రాలూ యిదేవిధంగా అధికోత్పత్తిని సాధించవచ్చు.

అధికోత్పత్తినిసాధించడానికి రైతు సమస్యల్ని పరిష్కరించడం అవసరమని ఆయన అన్నారు. రైతుకుఇంకా కొంతధరను ఎక్కువ ఇవ్వాలి. అయితే వినియోగదారుపై భారంపడకుండా మధ్యవర్తుల్ని తొలగించాలి.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం తన సవరణను ప్రతిపాదిస్తూ అధికోత్పత్తికి అవసరమైన వాతావరణాన్ని గ్రామాలలో కలిగించాలన్నారు.

మరికొందరు యితర సభ్యులు కూడ సవరణల్ని ప్రతిపాదించారు. కాని అవి చివరకు విరమించుకోబడటం లేక ఓటింగ్‌లో వీగిపోవడం జరిగింది.

మాజీ కేంద్ర మంత్రి శ్రీ మహావీర్ త్యాగి, ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ మంత్రి శ్రీ వి.బి.రాజు, శ్రీ శుక్ల శ్రీ శాస్త్రి, శ్రీ అబ్దుల్ ఘని ప్రభృతులు తమతమ సవరణల్ని ప్రతిపాదిస్తూ ప్రసంగించారు. శ్రీ వి.బి రాజు వినియోగ దార్లకు- ముఖ్యంగా పట్టణాలలో- సరసధరలకు తిండిగింజల్ని సరఫరా చేయడంలో సంఘ విద్రోహకుల చర్యల్ని నిరోధించడానికై తిండిగింజల విషయమై స్టేట్ ట్రేడింగ్‌ను ఏర్పాటు చేయాలని తన సవరణలో సూచించారు

కేరళలో 2 లక్షలమంది కార్మికుల సమ్మె

ఎర్నాకులం, అక్టో 25

కేరళలోని 500 తేయాకు, రబ్బరు తోటలలోని సుమారు 2 లక్షల మంది కార్మికులు నేడు ప్రారంభమైన సాధారణ సమ్మెలో పాల్గొన్నారని సంయుక్త కార్యాచరణ ప్రతినిధి ఒకరు విలేఖరులకు చెప్పారు. కార్మికులకు వేతనాలు, యితర సౌకర్యాల్ని హెచ్చించాలని కోరుతూ యీ సమ్మె ప్రారంభించబడింది.

పైడిగం ప్రాజెక్టు

హైద్రాబాద్, అక్టో 25

శ్రీకాకుళం జిల్లాలో పైడిగం నిర్మాణానికి రు-10.60 లక్షలు లేక ప్రత్యక్ష పరోక్ష ఖర్చులతోసహా రు-11.74 లక్షల మొత్తాన్ని ప్రభుత్వం మంజూరుచేసింది- ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోమధ్యతరహా ప్రాజెక్టుగా యిది పరిగణించబడుతుంది-

1958-59 సంవత్సరానికి యీపథకానికి రు-4 లక్షలు కేటాయించారు-

భూసంస్కరణలపరిశీలనకు ఉపసంఘం

15గురు సభ్యులతో ఏర్పరచ ఎ. ఐ- సి- సి- రహస్యసమావేశంలో నిర్ణయం

హైద్రాబాద్, అక్టో 25

నేటిఉదయం అఖిలభారత కాంగ్రెస్ కమిటి రహస్య సమావేశంలో జటిలమైన భూసంస్కరణల సమస్యను పరిశీలించి వ్యవసాయోత్పత్తినిగూర్చి అన్నిఅంశాల సమగ్రంగా పరిశీలించుటకు పదిహేను గురు సభ్యులతో ఒక సబ్‌కమిటిని వేయ నిర్ణయించినది.

ఈ సబ్‌కమిటిని కాంగ్రెస్ అధ్యక్షులు ఢేబర్ నామినేట్ చేయగలరు. ఇది నాగపూర్‌లో జరిగేది. ఎ. ఐ. సి. సి. సర్వసభ్యసమావేశానికి వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధిపై సవివరంగా తమ ప్రతిపాదనల అందించగలదు.

వ్యవసాయోత్పత్తి హెచ్చింపు భూసంస్కరణలగూర్చి పలువురు సభ్యులు ఈ సమస్యపై తమ అభిప్రాయాల వెల్లడించారు. ప్రధాని నెహ్రూతో సహా మొత్తం 15 మంది తమ అభిప్రాయాల ఈ చర్చలో వ్యక్తీకరించారు. దీనిలో పాల్గొన్న మిగతావారు ప్లానింగ్ కమిషన్ సభ్యులు శ్రీమన్ నారాయణ, కేంద్ర ఆహారమంత్రి ఎ పి. జైన్, ఒరిస్సా ముఖ్యమంత్రి హరేకృష్ణ మెహతాబ్, సి సుబ్రహ్మణ్యం, మద్రాస్ ఆర్థిక మంత్రి, వి- బి- రాజు ఆంధ్ర ప్లానింగ్ మంత్రి, ఎమ్- వి- కృష్ణప్ప కేంద్ర ఆహార ఉపమంత్రి ఎస్-ఎమ్- మిశ్రా కేంద్ర ప్లానింగ్ ఉప మంత్రి డాక్టర్ పట్టాభి సీతారామయ్య, మహావీర్ త్యాగి, ఎస్-ఎస్-రెడ్డి-

భూవసతి గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించడంవల్ల ఆహారోత్పత్తి తగ్గగలదని కొందరు అభిప్రాయ పడినారు- ఇప్పుడు కావలసినదల్లా భూములులేని చిన్న కారు రైతులకు భూములు చూపించడమేనని రైతులకు భూముల ముక్కలుగా పంచిఇచ్చిన ఎడల తగిన సాధన సంపత్తి లేని రైతులవల్ల వ్యవసాయం జరుగక ఆహారోత్పత్తి దెబ్బతినగలదని వీరు అన్నారు. కొందరు వీరి అభిప్రాయాల వ్యతిరేకిస్తూ ఆహారోత్పత్తి తగ్గకుండా సహకార వ్యవసాయాన్ని అమలుపరచవచ్చునన్నారు-

రాజీనామా యివ్వ శ్రీ ఢేబర్ సంకల్పం

సంస్థకుగాక వ్యక్తులకు ప్రాధాన్యం చూపబడుతున్నందుకు వ్యతిరేకత

న్యూఢిల్లీ, అక్టో 25

కాంగ్రెసు అధ్యక్ష పదవిని విరమించుకోవాలనే నిర్ణయాన్ని శ్రీ యు.ఎన్. ఢేబర్ వదులుకోలేదనీ, ఆయన హైద్రాబాద్ ఎ-ఐ-సి-సి రహస్య సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తారనీ విశ్వసనీయముగా తెలుస్తున్నది.

జనవరిలో నాగపూర్‌లో జరిగే కాంగ్రెసు మహాసభ అనంతరం పదవినుండి విరమించుకోవాలని శ్రీ ఢేబర్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

కేవలం వ్యక్తులకే ప్రాధాన్యమిచ్చి సంస్థను విస్మరించేతత్వం పోవాలని శ్రీ ఢేబర్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది. అదేవ్యక్తులు ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ దీర్ఘకాలం అధికారంలోఉండడానికి తీవ్రవ్యతిరేకత కనిపిస్తున్నది.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు

ఎక్కువగా సరఫరా చేసే విషయమై సంప్రదింపులు

కరాచి, అక్టో 25

యునైటెడ్ స్టేట్సు రక్షణ శాఖ కార్యదర్శి మాక్‌లరీ పాకిస్తాన్ అధ్యక్షులు జనరల్ సికిందర్ మిర్జాను ఛీఫ్ మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్ జనరల్ అయూబ్‌ఖాన్‌ను కలిశారు.

యునైటెడ్ స్టేట్సు రక్షణ శాఖ కార్యదర్శి బాంకాకునుండి ఇక్కడికి వచ్చారు. నాల్గురోజులు పాకిస్తాన్‌లో ఉంటారు. ఈతను పాకిస్తాన్ అధినాయకులతో జరిపిన సంప్రదింపుల వైనమేమిటో తెలియరాలేదు పాకిస్తానుకు అమెరికా ఆయుధ సహాయాన్ని హెచ్చించే విషయమై చర్చలు జరిగి ఉండవచ్చుననిభావింపబడుచున్నది.—

విమాన ప్రమాదంలో ఆర్గురి దుర్మరణం

డెట్రాయిట్, అక్టో 26

బ్రిటన్‌నుండి అమెరికా వచ్చిన ఆర్ ఎఫ్. జెట్ బాంబర్ విమానం నేడు ప్రమాదానికి గురికాగా అందున్న విమాన సిబ్బంది ఆరుగురూ చనిపోయారు. అది క్రిందకు దిగబోతూ యిండ్లకు కొద్దిగా రెండు యిండ్లకు నష్టం కల్గింది. కొందరు గాయపడ్డారు.

విమానప్రమాదంలో ఆర్గురి దుర్మరణం

డెట్రాయిట్, అక్టో 26

బ్రిటన్‌నుండి అమెరికా వచ్చిన ఆర్ ఎఫ్. జెట్ బాంబర్ విమానం నేడు ప్రమాదానికి గురికాగా అందున్న విమాన సిబ్బంది ఆరుగురూ చనిపోయారు. అది క్రిందకు దిగబోతూ యిండ్లకు కొద్దిగా రెండు యిండ్లకు నష్టం కల్గింది. కొందరు గాయపడ్డారు.

అన్నిరకముల
బట్టలు
మరియు
స్టేన్‌లెస్ స్టీల్ పాత్రలు
వి.బాలయ్య అండ్ సన్స్
కాచిగూడ రోడ్, హైద్రాబాదు. ఎ.పి.
ఫోన్: 2480
A.A

FOR
FIRST CLASS DRY CLEANING
Remember
Fashions
ELECTRIC
DRY-CLEANERS

అఖిలభారత కాంగ్రెస్ సమావేశ సందర్భకులకు
మా శుభాభినందనలు!
మీరు కోరిన రంగులలోను, నమూనాలలోనూ మా స్వంత ఫ్యాక్టరీలో
ధర్మవరం సిల్క్ చీరెలు
తయారుచేసి సకాలంలో యిచ్చుట మా ప్రత్యేకత
మా వద్ద బెంగుళూరు, కంచి, బెనారెస్ సిల్కు చీరెలు,
గద్వాల్, కోయంబత్తూర్, వరయూర్, కోరంబాకం, వెంకటగిరి,
ఉప్పాడ నూలు చీరెలు ప్లాక్ చీరలు, జోలీ కనుములు వివిధరంగులలో అనేక నమూనాలతో సుందరములు గలవు.
నాణ్యత అరిచు వారికి నమ్మకమైన సంస్థ!!
ధర్మవరం సిల్క్ హౌస్
జనరల్ బజారు. సికింద్రాబాదు. ఫోన్. 74085.
(P. A)

అఖిలభారత కాంగ్రెసు మహాసభల శుభసమయమున
మహాజనులకు మా అభివందనములు
నాణ్యమైన బట్టలు! సరసమైన ధరలు!!
విసుంశెట్టి సూర్యనారాయణ
అమిరిశెట్టి శంకరయ్య
గద్వాల మరియు బొంబాయి బట్టల దుకాణం
3121 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు కు
విచ్చేయ ప్రార్థన
వి. ఏ. షాపు
Raj

గమనిక. మాదుకాణమునకుబ్రాండెడులేవు
ESTD 1914
అన్నిగ్రామాల కొత్తరకముల చేనేత చీరలు
నీలకంఠంనర్సిములు
చేనేత బట్టల దుకాణం
సుల్తాన్ బజారు (ఫోన్:4907) హైద్రాబాద్.ఆ.ప్ర

కాశ్మీర్ ప్రభుత్వాన్ని కూలద్రోయాలనే కుట్ర

కోర్టుముందు మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లా హాజరు

జమ్ము, అక్టోబరు 25

కాశ్మీర్ మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లాను ఆతనిమంత్రివర్గములోని రెవిన్యూ మంత్రిని మరి 24 గురిని చట్టరీత్యా నెలకొల్పబడిన జమ్ము, కాశ్మీర్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్రపన్నారనే నేరంపై నిన్న స్పెషల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎన్. కె. హాక్ ముందు హాజరు పరిచారు.

ఖుడ్ సబ్ జైలునుండి షేక్ అబ్దుల్లాను కారులో జమ్ము లీసుకొని వచ్చారు.

ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కుట్ర పన్నిన వారి జాబితాలో షేక్ అబ్దుల్లా పేరును చేర్చాలని నిన్న కాశ్మీర్ పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ కోర్టుకు దరఖాస్తు పెట్టుకొన్నారు.

మీరు బాధపడుచున్నారా ?

* కడుపుఉబ్బరము. * కడుపులో మంట. * పులిత్రేణుపులు. * అజీర్ణము. * వాయువు యెక్కువగుట. * గ్రహణి. * వాంతులు.

నివారణవిధము కనుగొన్నారా!

లేని యెడల

నవరత్నకల్ప— వాడండి.

రవలు, రత్నములు, ముత్యము, పగడము, నీలము, నీలమణి, పచ్చ, గోమేధికము మున్నగు నవరత్నములతో తయారుచేయబడినది.

కని పెట్టిన వారు

ప్రపంచ ప్రఖ్యాత: కవిభాణ్:

పండిట్ దుర్గాదత్తశర్మ

వైద్యవాచస్పతి

Navaratna Kalpa-Pharmacy

Jullundur City (India)

శ్రీ వత్స ప్రొడక్టు

స్కిన్ డెక్స్

ఉత్తమ నివారణ ఆయింట్ మెంట్.

అంటి సెప్టిక్స్ బాక్టీరిసైడ్స్. జర్ మిసైడ్స్ మరియు స్కాబిసైడ్స్.

అన్ని యు సమపాళ్లలో కలిసియున్న మృదువైన ఆయింట్ మెంట్.

హైద్రాబాద్ రాష్ట్రమంతటికి ఏజంట్లు.

ఆంధ్రా కెమికల్ సప్లయిస్

బి.జి.స్టేషన్ రోడ్ (ఆబిడ్స్)

హైద్రాబాద్ (ఎ. పి.)

శిక్షణ యివ్వబడును.

S. S. L. C. (లేక) H. S. C. (లేక) P. U C. పాస్ లేక ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు పోస్టల్ అండ్ రైల్వే టెలిగ్రఫీ స్టులుగను, సిగ్నలర్సుగను, అసిస్టెంటు స్టేషను మాస్టర్లుగను, వైర్ లెస్ ఆపరేటర్లుగను మరియు టెలిఫోన్ ఆపరేటర్లుగను పనిచేయుటకు శిక్షణ ఇవ్వబడును. శిక్షణ కాలము 3 నెలలు. టెలిఫోను ఆపరేటరుగా శిక్షణ పొందదలచినవారికి 1 నెలమాత్రమే. పూర్తి వివరములకు 25 N. P M. O. ద్వారా పంపవలయును.

ప్రిన్సిపాల్

ఎ. టి. & డబ్ల్యు. టి. కాలేజి, పొత్తూరివారితోట, గుంటూరు.

కావలెను

పావల్స్‌కు పార్టుటైమ్ ఏజంట్లు కావలెను.

వివరములకు మరియు ఉచిత నమూనాలకు వ్రాయండి:—

Girson Knitting Works

Ludhiana (16)

విళంబి సం॥ ఆశ్వయుజ శు॥ చతుర్దశి రా. 6-31 తెల్లవారి రా. 11-57 ఉ. వ. 10-23 ము: 12 11 వరకు (శాలివాహన శకము: 4-8- 1880) 1958 అక్టోబర్ 26 ఆదివారము

విళంబి సం॥ ఆశ్వయుజ శు॥ పౌర్ణమి రా. 9-11 అర్థ రా. 3-4 రా. వ. 10-33 మొ: 12 బుధవారము (శాలివాహన శకము: 5-8-1880) 1958 అక్టోబర్ 27 సోమవారము

గ్రామాల స్థితి

"కొందరు ఎక్కువ భూవసతి గలవారు, కొందరు తక్కువ భూవసతిగలవారు కొందరుభూవసతిలేనివారు, మరికొందరు కూలి చేసుకొని బ్రతికేవారు--నేటి గ్రామాలలోని ప్రజలు యిన్నిరకాలుగా వున్నారు. యజమానులకు కూలీలకు మధ్య ప్రేమభావం లేదు. ఒకరిపై ఒకరికి ద్వేషభావాలు గూడా లేవు. ఎందుకంటే భారతీయులలో ద్వేషభావాలు గలవారు చాల తక్కువమంది ఉంటారు."

- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 అక్టోబర్ 26

ఆదివారము

అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశాలు

(3)

నేటితో అఖిలభారత కాంగ్రెస్ సంఘసమావేశాలు ముగియుచున్నవి. ఈ సమావేశాలలో అనేక ముఖ్యసమస్యలను గూర్చి చర్చలు జరిగి, తీర్మానాలు చేయబడినవి; దేశనాయకులు వివిధ సమస్యలమీద తమ అభిప్రాయాలను వెల్లడిచేసినారు. నిరాయుధీకరణ సమస్య, కేరళ పరిస్థితి, ఆహారపరిస్థితి, భూసంస్కరణలు మొదలైన సమస్యలమీద అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గము మరియు అఖిలభారత కాంగ్రెస్ సంఘము తీర్మానాలను గావించినది. ఈ కార్యక్రమాని కంతటికిని అగ్రనాయకులు చక్కగా మార్గదర్శకత్వము వహించినారు.

అఖిలభారత కాంగ్రెస్ సమావేశాల ప్రథమ సభయందు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఢేబర్ గారు ఉపోద్ఘాత రూపకముగా ప్రసంగించియున్నారు. ఈ ప్రసంగము క్లుప్తమైనప్పటికిని, అసలు సమస్యలను చక్కగా సూచించినది. గడచిన పది సంవత్సరాలలో కాంగ్రెస్‌పట్ల దేశములో క్రమక్రమము అభివృద్ధి చెందుచున్న అసంతృప్తిని శ్రీ ఢేబర్ గుర్తించినారు. ఈవిషయమై శ్రీ ఢేబర్ నిరాశా స్పృహలను ప్రకటించలేదు. నిరాశా నిస్పృహలను ప్రకటించుట వలన ప్రయోజనము లేదు. క్లిష్ట సమస్యలను యెదుర్కొనుటలో కార్యదక్షతనుచూపవలసి యున్నది. ఈ కర్తవ్యమున గూర్చి శ్రీ ఢేబర్ కాంగ్రెస్ గోత్రీకులను హెచ్చరించియున్నారు. కొంత కాలమునుండి కాంగ్రెస్ ప్రజలకు కొంతదూరమగుచున్నట్లు గోచరించుచున్నది. అందుచేత కాంగ్రెస్‌ను ప్రజలకు సన్నిహితము గావించి, పునరుజ్జీవింపజేసి, సంస్థను ప్రజలకు సంపూర్ణముగా ప్రాతినిధ్యమువహించునట్లు కృషిచేయ వలసిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలమీద కలదు. కాంగ్రెస్ కార్యకర్తలకు చిత్తశుద్ధి కర్తవ్యపరాయణత్వము, నిర్మలశీలము మిక్కిలి అవశ్యకములు. దేశములో సువ్యవస్థితమైన మరొక రాజకీయపక్షము లేనందు వలన కాంగ్రెస్ బాధ్యత యెన్నియో రెట్లు అతిశయించుచున్నది.

శ్రీ ఢేబర్ తమ ప్రసంగములో గడచిన పర్యాయము అఖిలభారత కాంగ్రెస్ సమావేశములో నిర్ణయించిన పదునాలుగు సూత్రాల ప్రణాళికను గూర్చి నొక్కి చెప్పియున్నారు. ఈ పదునాలుగు సూత్రాల ప్రణాళికలో మండల కాంగ్రెస్ సంఘాల నిర్మాణము, అధికాహారోత్పత్తికృషి, అభివృద్ధి ప్రణాళికలఅమలు ముఖ్యముగా పేర్కొనదగియున్నవి. మనము అధికాహారోత్పత్తి కృషిలో తగినంత విజయము పొందలేదు. మన అభివృద్ధిప్రణాళికల అమలులో దుబారాఖర్చు, అవినీతి ప్రత్యక్ష మగుచున్న నిదర్శనాలు గోచరించు చున్నవి. ఈ దుర్గుణాలను, తొలగించుకొని పురోగమించవలసి యున్నది. ఆశయాలు ఎంత మంచివైనను, సరిగా అమలు కాకపోయినచో, బూడిదలో పోసిన పన్నీరు కాగలవు.

ఇంతకు ముందటి సంపాదకీయాలలో మేము సూచించినట్లు యీ నాడు దేశములో కాంగ్రెస్ నెరవేర్చవలసిన గురుతర బాధ్యతలు ఎన్నియోకలవు. ఈ బాధ్యతలన్నింటిలో ముఖ్యాతి ముఖ్యమైనది ప్రజాస్వామ్య వ్యవస్థకు సుస్థిరమైన, సక్రమమైన ప్రాతిపదిక యొక్క నిర్మాణము. ఈ నిర్మాణముమీదనే దేశఅభ్యుదయము, కాంగ్రెస్ భవిష్యత్తు ఆధారపడియున్నవి. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూవంటి త్యాగమూర్తి మహోదారభావసంపన్నుడు, నిరంతర దేశసేవాపరాయణుడు మహా మేధావియైన మహనీయుని నాయకత్వ భాగ్యము మనకు కలదు. శ్రీగోవిందవల్లభ పంత్, మురార్జీదేశాయి, ఢేబర్ భాయి ప్రభృతుల నేతృత్వము మనకులభ్యమగుచున్నది. చరిత్ర నిర్మాణము జరుగుచున్న యీ కాలములో ప్రతి కార్యకర్త దృఢదీక్షతో తన కర్తవ్యమును నెరవేర్చ వలసి యున్నది.

ఇంకా ఒకతరంవరకూ టెక్నీషియన్‌ల కొరత తప్పదు

దేశం నూతన పారిశ్రామిక యుగంలో అడుగిడుతున్నది

పాలిటెక్నిక్ భవనానికి ప్రధాని శంకుస్థాపన

హైదరాబాదు, అక్టోబరు 25

భారీస్కీములు ప్రధానమైనవి, ముఖ్యమైనవి. వాని ప్రాధాన్యాన్ని ఎవరూ కాదనలేరు- కాని చిన్న స్కీములే దేశస్వరూపాన్ని మార్చగలవు.

నేటి ఉదయం అంబర్ పేటలో హైదరాబాదు పాలిటెక్నిక్ బిల్డింగుకు శంకుస్థాపన చేస్తూ ప్రధాని నెహ్రూ పై విధంగా అన్నారు. ఈ ఇన్‌స్టిట్యూటుకు భారతప్రధాని ప్రధాన పోషకులు గూడా- "మనం పెద్దపెద్ద స్కీములగూర్చి ఆలోచించే మనస్తత్వంలో పడ్డాం, అవిధంగా ఆలోచిస్తున్నామంటే అందు తప్పులేదు దేశ ప్రగతిని సత్వరంగా సాధించడానికి మనకుగల ఆకాంక్ష ఉత్సాహం అట్టిఆలోచనలను రేకెత్తిస్తున్నది- కాని ఒక్క భాక్రానంగల్ డామ్‌లాంటిది కట్టడానికి పెట్టే డబ్బుకన్నా చిన్నచిన్నస్కీముల పెక్కింటినిచేపట్టటం ఎక్కువలాభాన్ని కలిగించ గలదు."

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు ఈ ఇన్‌స్టిట్యూట్ నుండి శిక్షణపొంది బయటకు వచ్చే వారిని రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికయి ఎంతవరకు వినియోగించుకొనగలమా? అన్న సంశయాన్ని వెలిబుచ్చారు. ఈ రాష్ట్రానికి తగినన్ని పారిశ్రామికాభివృద్ధి స్కీములు లేవని వారన్నారు. కాని ఇది పరిమితమైన ఆలోచన మాత్రమే. ఇంకా కొన్ని సంవత్సరాల వరకు దేశంలో ఎంత మంది సాంకేతిక నిపుణులు తయారు అయినా వారికొరత ఉండకలదు- ఎంతగానో దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచవలసి ఉన్నది. ఇట్టి సంస్థలు యింకా ఎన్ని ఉండి ఎంతమంది శిక్షణపొంది బయటికి వచ్చినా మన దేశ అవసరాలకు చాలరో ఏమోఅని అంటూ ప్రధానినెహ్రూ ఒక ఉదాహరణను యిచ్చారు- హీరాకుడ్ దామోదరలోయ ప్రాజెక్టుల గూర్చి ఇంజనీర్లు అంచనా వేసినప్పుడు అందు ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తి పూర్తిగా మనం వినియోగించుకొనలేక పోతామేమోఅన్న సంశయాలు వెలిబుచ్చారు కాని ఈ ప్రాజెక్టుల నిర్మాణం తరువాత అక్కడ ఉత్పత్తిచేయబడుచున్న విద్యుచ్ఛక్తి పూర్తిగా వినియోగించుకొనడమే కాక ఇంకా అంతకన్నా మనఅవసరాలు పెరిగిపోయాయి గూడా- ఇంకా వచ్చే తరం వరకు దేశాభివృద్ధికయి మన అవసరాల స్థితి ఈ విధంగానే ఉండగలదనడంలో అతిశయోక్తి లేదు- మనకు విద్యుచ్ఛక్తి చాలకనే అణువిద్యుచ్ఛక్తి ఉత్పత్తికై ఆలోచిస్తున్నాము- నెహ్రూ ఇంకా ఇలా ప్రసంగించారు;—

ఇది వాస్తవంలో విద్యుద్యుగం, విద్యుచ్ఛక్తిపైనే మన ఆధునిక భౌతిక నాగరికత ఆధారపడి ఉన్నదని హెన్రీ ఫోర్డు అన్నట్టు జ్ఞాపకం ఆ వాక్యాలు నిజమైనవి- మనకు విద్యుచ్ఛక్తి అవసరాలతోపాటు ఇంజనీర్లు సాంకేతిక నిపుణుల అవసరం రోజురోజుకూ పెరుగుచున్నది.

భారత దేశం నూతన జీవితంలో ప్రవేశిస్తున్నది- అది ఒక్క పారిశ్రామికమే కాదు, సాంకేతిక శాస్త్రీయమైనదిగూడా. ఈనూతన జీవితం లేక యుగంలో అభివృద్ధికి విస్తృతమైన అవకాశాలు ఆశలతో పాటు ప్రమాదాలుగూడా ఉన్నాయి- ఎప్పుడైనా మంచీ చెడూ రెండూ పెనవేసుకొని ఉంటివి- పారిశ్రామిక జీవితంలో ప్రమాదాలు ఉండగలవు- అది తప్పని సరిగూడా-

ఈకొత్తజీవనంలోకి అధికసంఖ్యాకులయిన మనదేశీయ రైతాంగం మారడానికి కొన్ని సంవత్సరాలు పట్టగలదు—ఇది తుణికంలో అయ్యే పని కాదు—పట్టణాలలోఉండే కొన్నిలక్షల మంది తుణికంలో దేశ స్వరూపాన్ని మార్చగలమని తలవడం ఒట్టి భ్రమ మాత్రమే — ఇప్పటికే దేశంలో మార్పు గోచరిస్తున్నది— పారిశ్రామికీకరణ అంటే అందుపరిపాలకులకన్నా ఇంజనీర్ల అవసరమే అధికంగా ఉండగలదు-

శ్రీ సంజీవరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రధాని నెహ్రూ పాలిటెక్నిక్‌కు శంకుస్థాపనచేయడానికి ఆమోదించినందుకు తమ కృతజ్ఞతల తెలిపారు. నెహ్రూ శంకుస్థాపన కావించడం విద్యార్థులకు పాలిటెక్నిక్ నిర్వాహకులకు ఉత్సాహప్రదం కాగలదని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రయివేటు వర్గాలు తెరచిన అర్టుకాలేజీలు తగినన్ని ఉన్నాయి. ప్రజల సహకారముతో ఆ విధంగానే సాంకేతిక కళాశాలల స్థాపనకు ప్రభుత్వం కృషి చేస్తున్నది అని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ పరిశ్రమలు నెలకొనాలి అప్పుడే ఇట్టి సంస్థలలో తయారయే టెక్నీషియన్‌ల మనం వినియోగించుకొనే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం సాంకేతిక నిపుణుల అవసరం చాలా ఉన్నది. కొత్తపరిశ్రమల ఎన్నింటినో స్థాపించవలెను గూడా,

హైదరాబాద్ పాలిటెక్నిక్ ట్రస్టు చైర్‌మన్ డా॥ జి.ఎస్. మేల్‌కోటే ముఖ్యమంత్రి ప్రసంగానికి ముందు 1956 నవంబర్ 14వ తేదీ అనగా ప్రధాని జన్మదినోత్సవంనాడు తొలిమారుగా మీర్ అక్బర్ అలీఖాన్ ఎం.పి. 50 వేల రూపాయల విరాళం 7ఎకరాల భూమితో ఈపాలిటెక్నికు సంస్థ స్థాపనను గూర్చి ప్రతిపాదనను ప్రజలముందు ఉంచాడని ఆ తర్వాత ఈట్రస్టు ఏర్పరచబడి ప్రస్తుత పాలిటెక్నికు నిర్వహించబడుచున్నదని విన్నవించారు. ప్రజలు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఈపాలిటెక్నికు అవసరాన్ని గుర్తించి సాయపడుటకు ఎక్కువ కాలం పట్టలేదు. దీనికై పెట్టుబడి వ్యయం 15 లక్షలరూపాయలు, సాలీనా రు. 1.6 లక్షలు ఖర్చుకాగలదు. ఇందు సివిల్ మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగులో మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సు చెప్పబడుచున్నది. ఏటా 120 మంది విద్యార్థులు సివిల్ ఇంజనీరింగ్‌లో, 60 మంది మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగులందు ముప్పది మంది చొప్పున తీసుకొనబడుచున్నారు. ఇప్పుడు మొదటి మరియు రెండవసంవత్సరపు తరగతులందు240 మంది విద్యార్థులున్నారు.

ప్రిన్సిపాల్ ఖయ్యూమ్‌ఖాన్ కృతజ్ఞతలతో కార్యక్రమం సమాప్తమైంది.

ఉమ్మడిపోలీసు రిజర్వు దళం స్థాపన సమస్య

దక్షిణ రాష్ట్రాల మండలి సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, అక్టోబరు 25

ఆంధ్ర ప్రదేశ్, కేరళ, మద్రాసు, మైసూరు రాష్ట్రాలకు ఉమ్మడి పోలీస్ రిజర్వు దళాన్ని నెలకొల్పే ప్రతిపాదనను అక్టోబరు 21న తిరువనంతపురంలో జరిగే దక్షిణ రాష్ట్రాల మండలి సమావేశంలో చర్చిస్తారు. కేంద్ర దేశీయాంగమంత్రి, శ్రీగోవింద వల్లభ పంత్, యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. దక్షిణ ప్రాంతానికి తృతీయ పంచవర్ష ప్రణాళికకు అవసరమైన వృత్తి పనివారి సంఖ్యను పరిశీలించి మదింపు చేయడానికి నెలకొల్పబడిన ప్రాంతీయ సిబ్బంది వ్యవహారాల సంఘం తయారు చేసిన నివేదిక చేతివృత్తులలో అంతరరాష్ట్రీయ శిక్షణ వ్యవహారాలుకూడా యీ సమావేశంలో చర్చకు రాగలవు.

దక్షిణరాష్ట్రాల మండలిలో ఆంధ్రప్రదేశ్, మద్రాసు, కేరళ రాష్ట్రాలకు సభ్యత్వం వుంది. మైసూరు రాష్ట్రం ప్రత్యేక ఆహ్వానంపై యీ మండలి అన్ని సమావేశాలలోను పాల్గొంటుంది. దక్షిణ రాష్ట్రాల మండలి మొత్తం వైశాల్యం 1,71,800చదరపు మైళ్ళు. జనాభా 7కోట్ల 48 లక్షలు. వ్యవసాయం ప్రజల ప్రధానవృత్తి. ఈ మండలిలోని సాగుభూమి వైశాల్యం మొత్తం వైశాల్యంలో నూటికి 42.46 వంతులు. ఈమండలంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే ఆహార విషయకంగా మిగులు రాష్ట్రం. కేరళ, మద్రాసు రాష్ట్రాలు ఆహార దిగుమతులకోసం యితర రాష్ట్రాలపై ఆధారపడవల్సిందే. ఈ మండలంలోని సాగుభూమి వైశాల్యంలో నూటికి 64వంతుల భూమిలో వరిపంట పండుతుంది. తేయాకు, కాఫీ, నూనెగింజలు ముఖ్యమైన వాణిజ్య పంటలు. కేరళలోకొబ్బరి, మిరియాలు, జీడిపప్పు, అతిముఖ్యమైన పంటలు. వీటిని విదేశాలకు ఎగుమతిచేసి విశేషంగా విదేశీదవ్యాన్ని ఆర్జిస్తున్నారు. ఇనుము, బొగ్గు, మెంగనీసు స్వల్పంగా వున్నాయి.

ద్వితీయ ప్రణాళిక క్రింద 418.8 కోట్ల రూ. లు కేటాయించారు. తొలి ప్రణాళిక క్రింద కేటాయించిన మొత్తం 209.88 కోట్ల రూ.లు. ఈ మండలంలో అక్షరాస్యుల శాతం నూటికి 29.1 వంతులు అఖిల భారత సగటు శాతం నూటికి 16.6 వంతులు. కేరళలోని పూర్వపు తిరువాన్కూరు-కొచ్చిన్ ప్రాంతంలో అక్షరాస్యత అత్యధిక ప్రమాణాన్ని అందుకొన్నది. దానిశాతం 46.4 వంతులు.

నాగార్జునసాగర్

శ్రీ బి. ఆర్. టాండన్ సందర్శన

హైద్రాబాద్, అక్టోబర్ 25

కేంద్రప్రభుత్వ సమాజవికాసశాఖా కార్యదర్శి శ్రీ బి. ఆర్. టాండన్ ఐ. సి. యస్. గారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్లానింగ్ అభివృద్ధి శాఖా కార్యదర్శి శ్రీ సి. నరసింహం. ఐ.ఎ.యస్. గారితో సహా హైద్రాబాదు నుండి అక్టోబరు 9వ తేదీన గుంటూరు వచ్చారు. విజయవాడ రైలుస్టేషను వద్ద వారికి స్థానిక అధికారుల్లు స్వాగతం యిచ్చారు.

మంగళగిరి పంచాయతీ కంపోస్టు యార్డు సందర్శించి, అనంతరం పెరకలపూడి, పెదపాలెం, ఖాజీపేట, అనుపాలెం, మాచెర్ల, కొత్తపల్లిగ్రామాలకు వారు వెళ్ళిచూశారు.

శ్రీ బి. ఆర్. టాండన్ గారు జిల్లాలో అమల్లో ఉన్న వివిధ వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకున్నారు. కంపోస్టుయార్డులు, జపానువరి సాగు జరిగిన పొలాలు, ఆదర్శ క్షేత్రాలు, పండ్ల, కూరగాయల తోటలు, సహకార లిఫ్టు యిరిగేషన్ పథకాలు, జి2 మిర్చిపంట, జి2 జొన్న, వేరుసెనగ పొలాలు మొదలగునవి సందర్శించారు. అనుపాలెంలో వరిగైరు రాబీ ఉద్యమానికి ప్రారంభోత్సవం చేశారు. కమ్యూనిటీ అభివృద్ధి పథకంక్రింద జరిగిన కృషిని వారు చాలా మెచ్చుకున్నారు.

తరువాత వారు నాగార్జునసాగర్ అనకట్ట స్థలానికి వెళ్ళారు. అనకట్టను, కాల్వలను పరిశీలించారు. జిల్లా ప్లానింగ్ ఆఫీసరు వారిని వెంటబెట్టుకుని తీసుకువెళ్ళి అక్కడి విశేషాలు శిథిలాలు చూపించారు.

నేపాల్ యువజన ప్రతినిధివర్గం

ఢిల్లీ యువజనోత్సవాలకై రాక

పాట్నా, అక్టో 25

ఢిల్లీవెళ్ళుతూ 15గురు సభ్యులుగల నేపాల్ యువజనప్రతినిధివర్గం ఇక్కడికి వచ్చినది ఈ నెల 27వ ప్రారంభమయ్యే యువజనోత్సవాలలో ఈ ప్రతినిధివర్గం పాల్గొంటుంది. ఆ తరువాత దేశంలోని ప్రధాన అభివృద్ధి కేంద్రాలను, విద్యాసంస్థలను దర్శించగలరు.

జాతీయ రహదార్లకు వరదలవల్ల నష్టం

స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలగూర్చి చర్చలు

న్యూఢిల్లీ, అక్టో25

వివరీతమైన వరదలవల్ల గూర్‌గాంవ్, మథుర జిల్లాలలో చాలా ప్రాంతం మునిగిపోవడంవల్ల యేర్పడిన సమస్యలను గురించి న్యూఢిల్లీలో కేంద్ర రవాణా, కమ్యూనికేషన్లశాఖ స్టేటు మంత్రి, శ్రీ రాజ్‌బహదూర్ యేర్పాటుచేసిన సమావేశంలో చర్చలు జరిగాయి. ఆగస్టు, సెప్టెంబరు నెలలలో అయిదు వారాలపాటూ, మళ్ళీ సెప్టెంబరు 28 నుంచి యింతవరకూను ఆ ప్రాంతమంతా మునిగిపోయింది.

పంజాబు రాష్ట్ర యిరిగేషన్, పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రులూ, కేంద్ర యిరిగేషన్, విద్యుత్‌శాఖ మంత్రి, రైల్వేల, సైనికశాఖల ప్రతినిధులూ యీ సమావేశంలో పాల్గొన్నారు. వరదల సమస్యను పరిష్కరించడానికి తీసుకోదగు స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలను గురించి ఆ సమావేశంలో చర్చలు సాగాయి.

కొత్తగా విశాలమైన మురుగు నీటి కాలువలను యేర్పరచడం యెంతయినా అవసరమని అందరూ ఒప్పుకున్నారు బట్టఖుర్, పాల్‌వాల్, హోడర్ ప్రాంతాలలో కొత్తగా మురుగునీటి కాలువలనునిర్మించేందుకు పంజాబు రాష్ట్ర యిరిగేషన్ శాఖ ఒక పథకాన్ని రూపొందించింది. కొద్దిపాటి సవరణలతో యీ పథకాన్ని త్వరలోనే అమలు జరుపాలనీ, రైల్వే శాఖ, రోడ్లూ, కాలువల నిర్మాణ శాఖలూ కలిసి ఉమ్మడిగా పనిచేసి, వచ్చే వర్షాకాలంలోగా యీ పనిలో మొదటి దశను పూర్తిచేయాలనీ యీ సమావేశం అభిప్రాయపడింది.

ఇవన్నీ పల్లపుప్రాంతాలు కావడం వల్ల నీటిముంపు తప్పదు. అందువల్ల ఢిల్లీనుంచి మథురవరకూవున్న జాతీయ రహదారి మట్టాన్ని పెంచాలి.

వీలైనంత త్వరలో యీ రోడ్లపై ప్రయాణం చేయడానికి అన్ని యేర్పాట్లు జరుగుతున్నాయి. ఇంకా పైన వర్షం పడకపోతే ఢిల్లీ-ఆగ్రా రోడ్డు మీద 1958 నవంబరు 1వ తేదీనుంచి ఢిల్లీ-జయపూర్ రోడ్డుమీద, నవంబరు 5వ తేదీనుంచి ప్రయాణం సాధ్యపడుతుందని అనుకుంటున్నారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్‌తో దౌత్య సంబంధాలు

ఇప్పటికీ ఏర్పరచుకొన తాము సిద్ధమేనని ట్యూనీషియా

ట్యూనిస్, అక్టోబర్ 25

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ తో తమ ప్రభుత్వం దౌత్య సంబంధాల ఏర్పరచుకొనదలుస్తున్నదని అయితే ఇందుకు తనకు రాజకీయ ప్రత్యర్థి అయిన సాల్కాబిన్ యూసుఫ్‌ను గూర్చి కైరో ప్రభుత్వం తేల్చివేయాలని ట్యూనీషియా అధ్యక్షులు హాబీబ్ బొర్జీబా నేడు తెలిపారు.

ట్యూనీషియా అధ్యక్షులు బొర్జీబాను హత్యచేయడానికి కుట్రపన్ని ఆకుట్ర వెల్లడిఅయినతర్వాత సాల్కాబిన్ యూసుఫ్ కైరోకు పరారిఅయినాడు. ఈతనికి మరణ దండన విధించబడగా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఆశ్రయాన్ని ఇచ్చి కాపాడుతున్నది. ఇటీవలనే ఈ దేశాలు రాయబార సంబంధాల తెగదెంపులు చేసుకొన్నాయి.

గ్రామాభివృద్ధి కార్యక్రమాలు

జిల్లా అధికారుల సహాయంఉంటే విజయవంతం కాగలవు

[మన విలేఖరి]

కర్నూలు, అక్టో 24

"గ్రామాభివృద్ధి కార్యక్రమాలఅవసరాలకు జిల్లా అధికారులు తగు సలహాలు, సంపూర్ణ సహకారమిస్తే, ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి ప్రణాళికలంతా విగ్విజయమవుతాయని" గత 18వ తేదీన జిల్లాకాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

సమావేశానికి అధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి [ఎం—ఎల్—సి] అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యులు చేస్తున్న విమర్శనలు ఖండించారు.

పాధ్యతా రహితంగా మాట్లాడి కేరళ ముఖ్యమంత్రి కోర్టులో బహిరంగంగా క్షమాపణ కోరవలసివచ్చిన విషయం ఆయన ప్రస్తావించారు.

శ్రీయుతులు వవం శంకరశర్మ ["హితవాది" సంపాదకులు] యన్. కె. లింగం [ఎం-ఎల్-ఎ] యం. శేషన్న, బి. రామిరెడ్డి ఇంకా తదితరులు మాట్లాడారు.

ఆళ్ళగడ్డ తాలూకాలోని పాతచెర్వుల మరమ్మతు, అహోబిలం దగ్గర మలంవాండ్ల చెర్వును నిర్మించుతూ, కోయలకుంట్ల తాలూకాలోని తిమ్మనాయుడి చెర్వు తెగినందువల్ల నష్టపడిన గ్రామాలకు వెంటనే ఆర్థిక సహాయము చెర్వు మరమ్మతులు ప్రభుత్వము శీఘ్రచూపాలంటూ తీర్మానం చేయబడింది.

యువజన కాంగ్రెసు ఎన్నికలు

"నేటి యువకులు భావి పరిపాలకులేగాక పంచవర్ష ప్రణాళికల విజయానికి కూడా యువకులే బాధ్యత వహించాలని జిల్లా యువజన కాంగ్రెసు ఎన్నికతో సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అన్నారు."

ఈ జిల్లాలో యువజన కాంగ్రెసు సంఘం శ్రీ ఆర్.వి. శేషాద్రి కృషివల్ల స్థాపించబడి, అభివృద్ధి చెందింది. ఆయనస్థానే శ్రీ పి.వి. ధర్మారెడ్డిని అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ శేషాద్రి కాంగ్రెసు వ్యవస్థలోకి తీసుకోబడ్డారు.

ఈ క్రిందివారు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకోబడ్డారు:

అధ్యక్షులు : శ్రీ పి.వి. ధర్మారెడ్డి. ఉపాధ్యక్షులు : పి.సి.వి. సుబ్బారెడ్డి, కె. యల్లారెడ్డి, కార్యదర్శులు : కె. నాగిరెడ్డి, జి.సి. శంకరయ్యగార్లు.

ఇల్లుకూలి మృతి

విజయనగరం, అక్టోబర్ 25

ఇక్కడ గత వారం రోజులనుండి కురుస్తున్న అధిక వర్షాలవల్ల నిన్న లంకవీధిలో ఒక పూరి గుడిసె కూలి 60 సంవత్సరాల ముదుసలి బంగారు చిన్నమ్మ మరణించినది.

పాకిస్తాన్‌కు నూత్న కేంద్ర మంత్రి వర్గం

జనరల్ ఆయూబ్‌ఖాన్‌కు ప్రధానిత్వంతో పాటు రక్షణశాఖ గూడా

కరాచి, అక్టోబర్ 25

పాకిస్తాన్ అధ్యక్షులు సికిందర్ మీర్జా గత రాత్రి 12 మంది సభ్యులతో కేంద్ర మంత్రి మండలిని ఏర్పరచారు. ఛీఫ్ మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్ జనరల్ ఆయూబ్‌ఖాన్ ఈ నూతన మంత్రి మండలికి ప్రధాని ఈతనే పాకిస్తాన్ సర్వ సైన్యాధ్యక్షుడుగా వ్యవహరిస్తాడు.

ఈతనుగాక నూతన మంత్రివర్గంలో నలుగురు సైనిక సభ్యులు, ఎనిమిది మంది సివిలియన్‌లు ఉన్నారు.

జనరల్ ఆయూబ్‌ఖాన్ రక్షణ మంత్రి కాశ్మీర్ వ్యవహారాల శాఖలను ఉంచుకొన్నారు, మేజర్ జనరల్ మంజూర్ ఖాదరి విదేశాంగమంత్రిగా నియమింపబడినారు. మేజర్ జనరల్ ఆజమ్‌ఖాన్‌కు పునరావాస శాఖ ఇవ్వబడినది.

ఇంకా పాక్ మంత్రి వర్గంలో శాఖల విభజన ఇలాజరిగినది:—

ఇప్పటివరకు ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఉన్న ఎఫ్- ఎమ్- ఖాన్ (కమ్యూనికేషన్స్) లెఫ్టినెంట్ జనరల్ బుర్కి [ఆరోగ్యం సాంఘిక సంక్షేమం] హబీబుర్ రహమాన్ [విద్యా సమాచారం బ్రాడ్ కాస్టింగ్] లెఫ్టినెంట్ జనరల్ కె- ఎమ్- షేక్ [హోం శాఖ] ఎ- కె- ఖాన్ [పరిశ్రమలు] హఫీజుర్ రహమాన్ [ఆహారం వ్యవసాయం] జుల్‌ఫికార్ బుట్టో [వాణిజ్యం] ఎమ్- మోయాబ్ [ఆర్థిక శాఖ] మౌల్వీ



12 వ అద్భుత వారము

విజయవంతముగా నడుచుచున్న ఉత్తమ చిత్రము.

"మధుమతి"

జమ్ ఖుద్ & ప్యారడైజ్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు : 3-15, 6-15, 9-30 గం॥

ప్రారంభము నుండి తప్పక చూడండి.

రషీద్ మెహతా అండ్ కంపెని విడుదల.

6 వ సంయుక్త వారము.

మినర్వా ముఖిటోన్ వారి

* జైలర్ *

తారలు :- సోహరాబ్ మోడి, గీతాబాలి, అభిభట్టాచార్య, దేశిఇరాని, కామినీకౌషల్ మరియు ప్రతిమాదేవి.

దర్శకత్వం : సోహరాబ్ మోడి. సంగీతం : మదన్ మోహన్.

ప్యాలెస్ కమల్ అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు, 3 ఆటలు: 3-30; 6-30; 9-30 గం.

(Trupix) సెలెక్టు పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

అమర్ టాకీస్- చిల్కలగూడ.

ప్రతిభా వారి

దొంగలున్నారు జాగ్రత్త

నటులు: జగ్గయ్య. గిరిజ, రమణారెడ్డి, జి. వరలక్ష్మి.

ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥

(Cima) పూర్ణా విడుదల.

12 వ పసందైనవారము

హృదయముల కరిగించు ఉత్తమ కథావస్తువు

బి. ఆర్. ఛోప్రావారి

* సాధన *

తా: వైజయంతీమాల, సునీల్ దత్, మన్ మోహన్ కృష్ణ, రాధాకృష్ణ.

దర్శకత్వం: బి. ఆర్. చోప్రా. సంగీతం: ఎన్. దత్తా.

కథ: పండిట్ ముఖరంకర్.

దీపక్- హైదరాబాద్.

నేడు 3 ఆటలు :- 3-30, 6-30 మరియు 9-30.

(Cima) ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ విడుదల.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథచక్రవర్తి

26-10-1958 ఆదివారమునుంచి 1-12-1958 శనివారము వరకు

గ్రహగతి:- మీనములో కేతువు - వృషభములో శుక్రుడు - కన్యలో రాహువు - తులలో రవి, గురు, శుక్రులు- 31 వరకు బుధుడు- వృశ్చికములో శని, 31 నుంచి బుధుడు- మీన, మేష,వృశ్చిక,మిథునములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని,భరణి,కృత్తిక 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగాఉంటుంది. కాని అనారోగ్య లక్షణములుంటవి. ద్విగుణీకృత క్లేశము,ఎడతెగని వ్యయము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 31 వరకు వ్యసనము 31 నుంచి సంతోషము. 1వ తేదీ నుంచి. అశ్విని- నూతన కార్యనిర్మాణము. 28 ఇష్టమిత్రగోష్ఠి, ఉత్సాహము. 1 బంధుదర్శనము, ధన లాభము. భరణి- ప్రయత్నముతో కార్యసాధనము. 28 బంధుదర్శనము, అమితాహార భక్షణము. కృత్తిక- అకారణ శత్రుత్వము, 29 ఇష్టమిత్రగోష్ఠి,బద్ధకము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. కాని క్లేశము, దుఃఖము, దండుగలు, హాని, ఖేదము సంప్రాప్తమవుతవి. 31 వరకు ఆభరణప్రాప్తి 31 నుంచి వ్యసనము. రోహిణి- విచిత్రవస్తులాభము. 29 బంధుదర్శనము, భోజనము వల్ల నీరసము 30 ఇష్టమిత్రిగోష్ఠి, మంద వ్యవహారములు. మృగశిర- రాజకీయ వ్యవహార భీతి. 30 బంధుదర్శనము, శుభవార్తా ప్రసంగము. ఇష్టమిత్రగోష్ఠి, విచిత్రవస్తుసందర్శనము.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు1, 2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. సుఖము ఇనుమడించియుంటుంది. కాని కలహము, చిత్తచాంచల్యము, సంతాపము సంప్రాప్తమవుతవి. 31 వరకు దరిద్రదశ 31 నుంచి ఆభరణ ప్రాప్తి. 26వ తేదీ మంచిది. ఆర్ద్ర- దుష్టవార్తాశ్రవణము. 26 ఇష్టమిత్రిగోష్ఠి, అరణ్యవస్తుప్రాప్తి. 30బంధుదర్శనము, మృదుమధురపదార్థ భక్షణము 31 ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీనల్లాపము. పునర్వసు- నూతన వ్యాపార ప్రయత్నము. 26 బంధుదర్శనము, ధన వ్యవహారములో ఆలోచన. 31 బంధుదర్శనము, జ్యోతిషవిద్యా ప్రసంగము, ఇష్టమిత్రగోష్ఠి, ప్రియవస్త్రధారణ.

కర్కటకము:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష

ఈవారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము. సౌఖ్యము ఎడతెగకుండాఉంటుంది. శుభప్రాప్తి ఉంటుంది. కాని కలహము, వ్యయము, లోకుల చూపులో చులకనయగుట అనే పీడలుఉంటవి. 31 వరకు ఇనుమడించిన శుభము 31 నుంచి దరిద్రదశ 27, 28 తేదీలు మంచివి. పుష్యమి- నష్టధనప్రాప్తి. 27 ఇష్టమిత్రగోష్ఠి, అన్యనహాయాపేక్ష 31 బంధుదర్శనము, నాట్యదర్శనము 1 ఇష్టమిత్రగోష్ఠి, కేళీవిలాసము ఆశ్లేష- మిత్రజన సహాయము 27 బంధుదర్శనము, ధన లాభము. 1 బంధుదర్శనము, అన్యస్థల నివాసము, ఇష్టమిత్రగోష్ఠి, స్వేచ్ఛావిహారము.

సింహం:

మఘ,పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. సంపద్యోగము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కలహము, ఆపద, అనారోగ్యము, హాని, ధననాశము, సంభవించగలవు. 31వరకు వ్యయము 31 నుంచి శుభము. 30, 31 తేదీలు మంచివి. మఘ - సంగీత సాహిత్య సరస సల్లాపములయందు ఆసక్తి. 28 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. 1 బంధుదర్శనము మానసోల్లాసము. పుబ్బ - రాజకీయగోష్ఠి 23 బంధుదర్శనము అప్రియవార్తా శ్రవణము. ఉత్తర - వంచకులైన మిత్రులవల్ల మోసము. 29 ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1,2పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. అదృష్టము కలసి వస్తుంది. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ముప్పిరిగొన్న భయము, విడువని వ్యయము మోపు అవుతవి. 31 వరకు ఇనుమడించిన లాభము 31 నుంచి ఇనుమడించిన వ్యయము. 26, 1 తేదీలు మంచివి. హస్త - స్వస్త్రీ సౌఖ్యహాని 29 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. 30 ఇష్టమిత్రగోష్ఠి చపలమనస్సు. చిత్త - వ్యవసాయములయందు ఆసక్తి. 30 బంధుదర్శనము దూరవార్తాశ్రవణము ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము.

తుల:

చిత్త3,4 పాదములు, స్వాతి, విశాఖ 1,2, 3 పాదములు.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని స్థానచలన సూచనలున్నవి. తిప్పట, ఇనుమడించిన హాని, భీతి సంప్రాప్తమవుతవి. 31 వరకు నిర్బంధ పరిస్థితి. 31నుంచి లాభము. 26,27,28 తేదీలు మంచివి. స్వాతి - ధనవిషయమై ప్రయత్నము 26 ఇష్టమిత్రగోష్ఠి ఘన కార్యప్రయత్నము. 30 బంధుదర్శనము సంఘములో గౌరవము. 31 ఇష్టమిత్రగోష్ఠి నిర్మల మనస్సు. విశాఖ - రాజకీయ వ్యవహార జయము. 26 బంధుదర్శనము ధనవిషయమై ప్రయత్నము. 31 బంధుదర్శనము వర్తకజన స్నేహము. ఇష్టమిత్రగోష్ఠి,ఉల్లాసము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈ వారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఐశ్వర్యప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఆపద, దుఃఖము, కలహము,క్లేశము, విడువని వ్యయము సంభవించగలవు. 31 వరకు అనారోగ్యము 31 నుంచి నిర్బంధ పరిస్థితి. 26, 1 తప్ప తక్కిన అన్ని తేదీలు మంచివే. అనూరాధ- రాజకీయ వ్యవహార జయము. 27 ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాచరణము. 31 బంధుదర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట. 1 ఇష్టమిత్రగోష్ఠి వినోద క్రీడాసక్తి. జ్యేష్ఠ-యత్నీకృత కార్యసాధనము. 27 బంధుదర్శనము ధనలాభము. 1 బంధుదర్శనము సంగీత సరసల్లాపములు. ఇష్టమిత్రగోష్ఠి, కేళీలోలత్వము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైనకాలం. లాభము ద్విగుణీకృతముగాఉంటుంది. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని విరోధము, హాని, శోకము సంప్రాప్తమవుతవి. 31వరకు ఇనుమడించిన సంతోషము 31 నుంచి అనారోగ్యము 30, 31, 1 తేదీలు మంచివి. మూల - స్వాధికారాభివృద్ధి. 28 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ. 1 బంధుదర్శనము ధనలాభము. పూర్వాషాఢ-స్వప్రజ్ఞా కార్యాలోచనము. 28 బంధుదర్శనము అధికవ్యయము. ఉత్తరాషాఢ- ఆకస్మిక ధనవ్యయము. 29 ఇష్టమిత్రగోష్ఠి కలసి వచ్చినవనిచెడుట.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. లాభము ఎడతెగకుండా ఉంటుంది. కాని ధననష్టము, వైకల్యము, అవమానము, సంతాపము సంప్రాప్తమవుతవి. 31 వరకు శత్రునాశము 31నుంచి సంతోషము. 26, 1 తేదీలు మంచివి. శ్రవణం- కించిద్ధనలాభము 29 బంధుదర్శనము శరీరశ్రమ 30 ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన శ్రమ. ధనిష్ఠ - యత్నీకృత కార్యాలస్యం. 30 బంధుదర్శనము సత్కథాశ్రవణము. ఇష్టమిత్రగోష్ఠి, కఠిన సంభాషణ.

కుంభం:

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి నష్టముతో అంతమవుతుంది. స్త్రీలాభము సమకూరుతుంది సంతానసౌఖ్యసూచనకూడుతుంది. కాని అపరాధము, దరిద్రదశ, వైరము, శత్రుభీతి సంప్రాప్తమవుతవి. 31 వరకు కార్యవిఘ్నములు 31 నుంచి శత్రునాశము. 27, 28 తేదీలు మంచివి. శతభిషం- రాజకీయ వ్యవహారాటంకము. 26 ఇష్టమిత్రగోష్ఠి, ధన వ్యయము. 30 బంధుదర్శనము, నీటికి సంబంధించినవస్తులాభము. 31 ఇష్టమిత్రిగోష్ఠి, శ్వేత వస్తులాభము పూర్వాభాద్ర- మిత్రజనవశకార్యానుకూలత. 26 బంధుదర్శనము, ధన నిష్కర్షచ్చి 30 బంధుదర్శనము, క్రయవిక్రయ నైపుణ్యము. ఇష్టమిత్రిగోష్ఠి, శయ్యాభోగము.

మీనం :

పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. కాని అనారోగ్యము, హాని, కుటుంబపీడ, ముప్పిరిగొన్న భీతి సంప్రాప్తమవుతవి. 31 వరకు సంతోషము 31 నుంచి విఘ్నములు. 30, 31 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర - ఆకస్మిక రాజనన్మానము. 27 ఇష్టమిత్రిగోష్ఠి, కామచింత. 31 బంధుదర్శనము, ధన లాభము. ఇష్టమిత్రిగోష్ఠి, స్త్రీసౌఖ్యము. రేవతి- మహామహుల మైత్రి. 27 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణ. 1 బంధుదర్శనము, మతిమరపు. ఇష్టమిత్రగోష్ఠి, మధురపదార్థ భక్షణము.

...—

ఎ. ఐ- సి. సి. సభ్యులకై సాంస్కృతిక కార్యక్రమం

హైదరాబాదు, అక్టో 25

అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశాలకు హాజరవుతున్న డెలిగేట్ల కొరకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి నిన్నరాత్రి గాంధీ భవనంలో సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

ప్రధానినెహ్రూ, హోం మంత్రి పంత్, తదితర కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, యితర రాష్ట్ర మంత్రులు, ఎ. ఐ. సి- సి. సభ్యులు, యితర ప్రముఖులు హాజరయినారు. అకాడమీఅధ్యక్షుడు ఆర్. బి- రామకృష్ణరాజు, [ఎం.ఎల్.ఏ], అతిథులకు స్వాగతం చెప్పారు.

ఆంధ్ర బాలానంద సంఘ బాల బాలికల పూలపాటలతో కార్యక్రమం ప్రారంభమయినది. కుమారి సుమతి "పుష్పాంజలి" నృత్యం ప్రేక్షకుల "ప్రశంసల అందుకొన్నది.

హిందీ, తెలుగు, ఒరియా భాషలలో పాటలుకూడ కార్యక్రమంలో ఉన్నవి. నేడు రేపుకూడా అకాడమి వినోద కార్యక్రమాన్ని యేర్పాటు చేస్తున్నది.

అంతర్జాతీయ గోధుమ మహాసభ

భారత ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, అక్టో 25

జెనీవాలో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యాన రేపు ప్రారంభం కానున్న అంతర్జాతీయ గోధుమ మహాసభలో భారతదేశం పాల్గొంటున్నది.

ఈ సమావేశంలోఒకకొత్తఅంతర్జాతీయగోధుమ ఒడంబడికనుపసూత్రాలను అనుసరించి ఎలాకుదుర్చుకోవాలో చర్చించడం అవుతుంది. ప్రస్తుత ఒడంబడికకు 1959 జూలై31న కాలదోషం పట్టగలదు. గోధుమను దిగుమతి చేసుకునే సభ్యదేశాల సంఖ్య 36. ఇందులో ఇండియాకూడా ఉంది.

ఈ మహాసభకు హాజరయే భారత ప్రతినిధి వర్గానికి ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ బి. బి. ఘోష్ నాయకత్వం వహిస్తారు. ఆహారశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ బి. ఎల్. సానే ప్రత్యామ్నాయ ప్రతినిధిగా ఉంటారు. ప్రతినిధి వర్గంలో యితర సభ్యులు వీరు:-లండన్‌లోని భారతీయ హైకమిషను తాలూకు శ్రీ ఎస్. కృష్ణమూర్తి (అసోసియేటు సభ్యుడు). శ్రీ ప్రతాప్‌సింగ్ మధుర దాస్ విస్సాసీ (అనధికార) సలహాదారు.

శ్రీ బి.బి ఘోష్, శ్రీ సానే అక్టోబరు 25న న్యూఢిల్లీనుంచి బయలు దేరుతారు.

పాకిస్తాన్‌లో అరెస్టులు

కరాచీ, అక్టోబర్ 25

రిపబ్లికన్ పార్టీ యొక్క మరో ముగ్గురు ప్రముఖనాయకులు సయ్యద్ హదీఅలీ(లాహోర్)జాహిర్ ఇలాహి, ఖాజా మహ్మద్ షాహి (పెషావర్) పాకిస్తాన్ స్పెషల్ పోలీసుచే అరెస్టు చేయబడినారు.



దగ్గు,జలుబుజ్వరములకలరా!

ఋతువు మారుటవల్ల ఈవ్యాధులు ఉద్ధృతముగా వ్యాపించునను భయము కలదు వీటినుండి కాపాడుకొనుటకు ప్రథమచికిత్సగా ఉపయోగించండి. లేనియెడల కొద్దివ్యాధియే అపాయముకలుగ జేయును యునాని మందు "జిందా తిలిస్మాత్" యీ వ్యాధులను త్వరలో నివారించి మీ ఆరోగ్యమును అభివృద్ధిచేయుటలో అసమానమైన ఔషధము.

"జిందాతిలిస్మాత్"కొద్దిచుక్కలతోనే అన్ని వ్యాధులను నివారించును.

ZINDA TILISMATH

HYDERABAD DECCAN

A. B. C. బ్రాండ్ స్టెయిన్‌లెస్ స్టీల్ & బ్రాస్ పాత్రలు.

మిక్కిలి సరసమైన ధరలు: హోల్ సేల్ ధరలకు

వెంటనే వ్రాయండి.

ఏసియన్ బైసికిల్ కాంపొనెంట్స్

స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు తయారు చేయువారు

161, యరవాడ- పూనా.

20 విజయవంతమైన వారము

శ్రీ ప్రొడక్షన్స్,

మంచి మనసుకు మంచి రోజులు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, గిరిజ, రాజసులోచన

రీగల్ రాజేశ్వర్

హైద్రాబాదు. సికింద్రాబాదు.

ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥

3 వ వారము: రామాటాకీస్- కొత్తగూడెం.

హనుమాన్-రాయ్‌చూర్.

(Cima) రాజశ్రీ పిక్చర్స్ రిలీజ్.

31-10-58 (శుక్రవారం) మహత్తరమైన విడుదల

తలిదండ్రుల మధ్య అంతఃకలహములు చెలరేగినప్పుడు బాలుడు శాంతికై ప్రార్థించును.



తారాగణం:- రాజేంద్రకుమార్, కామినికదమ్, రాధాకృష్ణన్, బాలనటుడు: అశ్వని.

ప్యాలెస్ & కమల్

హైద్రాబాద్ హైద్రాబాద్

అజంతా - సికింద్రాబాద్

(ప్రకాశ్ పిక్చర్స్ విడుదల)

(Trupix)

కమాండింగ్ ఆఫీసర్

థర్డ్ ఆంధ్ర ఒటాలియన్ (నేషనల్ కేడెట్ కోర్ ఉస్మానియా యూనివర్సిటీ మరియు జియాలజీ శాఖాధ్యక్షులు).

తన అమూల్యాభిప్రాయమును ప్రకటించుచున్నారు.

హైదరాబాద్ నివాసులగు డాక్టర్ లుఖ్మాన్ గారు క్రొత్తవారు. సంవత్సరాల తరబడి వీరు ప్రజా సేవచేయుచున్నారు. నాకును కంటి అద్దములు అవసరపడి వీరి షోరూం

'జనతా ఆప్టీషియన్'

నిజాంషాహీరోడ్‌కు పోవుట తటస్థించినది. అతడు చాల చక్కని సుఖవంతమైన షోరూం యొక్క యజమానియే కాక స్వతహా మంచి అనుభవముగల నేర్పరి. ఇందుకు ఏలాంటి సందేహములేదు. పైకారణాలవల్ల నాకు చాల సంతోషము కలిగినది. దిన దినాభివృద్ధి పొందుచున్న వీరికి ఇంకా అధిక విజయము కలుగవలెనని కోరుచున్నాను.

సం।

తేది. 5-8-1957

సి. పి. డబ్ల్యు. డి, నాగపూర్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నాగపూర్ సెంట్రల్ డివిజన్, సి. పి. డబ్ల్యు. డి. నాగపూరు వారు భారతాధ్యక్షుని తరపున సి. పి డబ్ల్యు. డి; ఎం. ఇ. ఎస్; రైల్వేలు మరియు స్టేట్ పి. డబ్ల్యు. డి ల యొక్క గుర్తింపబడి మరియు సమర్థులైన కంటాక్టరుల నుంచి హైదరాబాద్ (సనత్‌నగర్) లో సబ్‌వర్కు ఆఫీసు బ్లాక్ యొక్క నిర్మాణము, ఆహారధాన్యగోడౌన్ నిర్మాణముకొరకు 15-11-58 తేదీ మధ్యాహ్నము 3 గం॥ వరకు సీల్డుటెండర్లు కోరుచున్నారు. టెండర్లు అదేరోజు మధ్యాహ్నము 3-30 గం॥ లకు తెరువబడును.

అంచనా వేయబడిన మొత్తము రు. 31976/- ఎర్నెస్టు పైకము రు. 799/- లు సెంట్రిలో లేక రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాలో గాని జమకట్టి చలాను రసీదును టెండరుతో జతపరచవలెను. టెండరు ఫారములు రు. 5/- చెల్లించినది 13-11-58 వరకు పైకార్యాలయము నుంచి పొందవచ్చును. (వాపసు ఇవ్వబడదు) కోరబడిన డిపాజిట్ చెల్లించి ప్రైజరీచలానా జతపరుచనట్టి టెండర్లు తాత్కాలికముగా నిలిపివేయబడును.

DA: 913 (32)

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

సోమవారం, అక్టోబర్ 27

ఉ॥ 6-30 సువ్రభాత్ (భ), 6-40 భక్తిరంజని. 7-00 హైదరాబాద్ బి వలె, 7-15 ఎం-తె-రావు: వీణ, 7-45 కర్ణాటకసంగీత శిక్షణ (జానియర్లకు). 8-00 హైదరాబాదు బి వలె, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ బి వలె, 1-30 శంకర్‌రావు; సితార్, 1-50 హైదరాబాద్ బి వలె, 2-00 కానూన్ వార్తలు: నిలయవిద్యాంసుడు, 2-10 ఉ-వా, 2-20 పాఠశాలలకు (ఉర్దూ), 2-50 క్లారినెట్: నిలయవిద్యాంసుడు, 3-00 హైదరాబాదు బి వలె 4-15 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 5-10 స్థానికప్రకటనలు, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-15 విశేష కార్యక్రమము (హిందీ), 7-00 హైదరాబాద్ బి వలె, 7-15 ఝులకియా (ఉర్దూ) 7-30 హైదరాబాద్ బి వలె, 9-15 ఉ-వా, 9-30 హిం దూస్థానీ సంగీతగోష్ఠి. 10-10 ఎం-తె- రావు: వీణ. 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె. 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 8-00 అం-వా, 8-15 హైదరాబాదుఎ వలె, 8-45 ప్రసారసమాప్తి

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 సి- భువనేశ్వరి, 1-00 మహిళా సమాజం. 1-30 హైదరాబాద్ ఎ వలె, 1-50 తె-వా, 2-10 లలిత్‌సంగీత్ (భ), 2-30 ఎం-వి-రమణ మూర్తి (భ) 2-50 హైదరాబాద్ ఎ వలె, 3-00 మాధ్యమిక పాఠశాలవిద్యార్థులకు [విజయవాడనుండిరిలే] 3-30 డి- సూర్యప్రభ: వయొలిన్ [విజయవాడ నుండి రిలే], 3-45 ఉన్నతపాఠశాల విద్యార్థులకు, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

30.14 మీ (9968 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, 7-30 ప్రాచీన కావ్యాలలో క్షేత్రమాహాత్మ్యం ప్రసంగము, 7-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-45 విజయమూరి వరదరాజ అయ్యంగార్- ఉపద్రష్ట కృష్ణమూర్తి: వయొలిన్, పి- సుబ్బారావు: మృదంగం, 9-00 అం-వా, 9-15 బి- సరళ:లలిత్ సంగీత్ (భ), 9-30 హైదరాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసారవిశేషాలు 6-40 భక్తిరంజని: 7-00 తె-వా, 7-15 ఎం-తె- రావు: వీణ (హైదరాబాదునుండి రిలే) 7-45 సంగీతశిక్షణ (హైదరాబాద్‌నుండిరిలే), 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 గజానన్ రావు జోషీ: వయొలిన్ (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి- ప్రసారము 2 (తరువాయి) 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు. 3-30 డి- సూర్యప్రభ, 3-45 హైస్కూళ్ళకు [హైదరాబాద్ నుండి రిలే], 4-15 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానికప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రాచీన కావ్యాలలో క్షేత్ర మాహాత్మ్యము ప్రసంగము [హైదరాబాద్ నుండి రిలే], 7-40 విరామసంగీతము [భ], 7.45 విం జ మూరి వరదరాజ అయ్యంగార్ (హైదరాబాదునుండిరిలే) 9-00 అం-వా, 9-15 ఆంధ్రలో గ్రామీణ రంగస్థలం ఎక్స్-ఎల్- మూర్ ఆంగ్ల ప్రసంగం (ఎ-భ), 9-30 ఫిల్మ్ గీతాలు (భ), 9-45 శాస్త్రీయ సంగీతము (భ), 10-00 డి- సూర్యప్రభ: వయొలిన్, 10-30 వాతావరణ సూచన, సాప్రారసమాప్తి

చేతి తయారీ వస్తువుల ఇతోధిక ఉత్పత్తి

ఎగుమతుల నిమిత్తం కేంద్ర ప్రభుత్వ సహాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 25

ఎగుమతులకుద్దేశించిన చేతి తయారీ వస్తువుల ఉత్పత్తికోసము, అంతరంగిక విక్రయ సౌకర్యాలను అభివృద్ధిపరచడంకోసము, ఇండియా ప్రభుత్వం ఆయా సంస్థలకు ఆర్థిక సహాయం మంజూరుచేసింది. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో భారతీయ చేతి వృత్తుల అభివృద్ధి సంస్థకు ఇందు నిమిత్తం 4 లక్షల రూ. లు ఋణం మంజూరు చేశారు.

ఈ సంస్థను ప్రభుత్వం క్రిందటి ఏప్రిలులో నెలకొల్పింది. ముఖ్యంగా విదేశాలనుంచి వచ్చే ఆర్డర్లను పురస్కరించుకొని చేతి తయారీ వస్తువులను త్వరత్వరగా ఉత్పత్తిచేయించి సరఫరా చేయడానికి యీ సంస్థ కృషిచేస్తుంది చేతి వృత్తుల అభివృద్ధికి అధికార అనధికార సంస్థతోపాటు భారతీయ చేతి వృత్తుల అభివృద్ధి సంస్థ కూడా తోడ్పడుతుంది. ఈ సంస్థ తనకు యిప్పుడు మంజూరు చేయబడిన మొత్తాన్ని ప్రైవేటు వ్యాపారస్థులకు సహకార సంఘాలకు పంచుతుంది. చేతి తయారీ వస్తువులకు విదేశాలిచ్చిన ఆర్డర్లను నెరవేర్చడానికి యీ సొమ్మును వినియోగించడం అవుతుంది.

అఖిల భారత చేతి వృత్తుల బోర్డు సిఫార్సులపై న్యూఢిల్లీలోని ఇండియన్ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడుకు 4 లక్షల ఋణం, 69,000 రూ. విరాళం మంజూరుచేశారు. కేంద్ర కుటీర పరిశ్రమల వస్తు విక్రయశాలను నిర్వహించడానికి యీ ఋణము, విక్రయశాలలో అదనపు సిబ్బందిని నియమించడానికి విరాళం వినియోగించడం అవుతుంది.

బొంబాయి, కలకత్తా, ఢిల్లీలలోని బోర్డు శాలూకు నమూనా, డిజైను కేంద్రాలలో ప్రదర్శన మందిరాలను ఏర్పాటు చేయాలనే పథకాన్ని ఇండియా ప్రభుత్వం ఆమోదించింది. ఇందు నిమిత్తం బోర్డుకు 1 95 లక్షల రూ. ల మొత్తం మంజూరుచేశారు. బోర్డుకు 48,000 రూ. విరాళంయిచ్చి దానిని అడయారులో కళాక్షేత్రంలో ఉన్న అర్ధకపు రంగుల పరిశోధనాలయానికి మంజూరు చేయవలసిందిగా కోరడం అయింది. బోర్డుసిఫార్సుపై ఇండియా ప్రభుత్వం పంజాబులో శాలువలపై బుటేదారీ పనిని అభివృద్ధిపరచడానికి ఒక పథకాన్ని ఆమోదించింది.

ఈ పథకాన్ని అమలుజరిపేనిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి ఒక లక్ష రూ. ఋణం, 9 వేల రూ. గ్రాంటు మంజూరు చేయబడింది.

.....

గ్రేన్ బ్యాంకు వార్షిక మహాసభ

పాల్వాయి, అక్టో 24

స్థానికంగా శ్రీ కొండలురావు [అడ్వొకేటు] అధ్యక్షతన సహకార గ్రేన్ బ్యాంకు వార్షిక మహాసభ పాల్వాయిలో జరిగినది జాతీయ గీతముతో సభప్రారంభింపబడినది. కార్యదర్శి శ్రీ సత్యం నివేదిక సమర్పించిరి.

1959 కార్యవర ఎన్నికలు జరిగి దిగువ వారెన్నికైరి:

కొండలురావు [అధ్యక్షులు] శంకరావు [ఉపాధ్యక్షులు], సత్యం [కార్యదర్శి] సీతారాంరావు [సహాయకార్యదర్శి], 7 గురు సభ్యులు.

బాలికాపహరణ హత్యా నేరాలు

సూరత్, అక్టోబర్ 25

ఒక బాలికను అపహరించి బలవంతంగా చెరచిన నేరంపై అమృతలాల్ బాబూభాయి పటేల్ (బొంబాయి)ని సతారా పోలీసులు అరెస్టుచేశారు.

ఆ బాలిక రు. 1800 తెచ్చినదనీ, వారు బొంబాయినుండి లేచి వచ్చారనీ చెప్పబడుతున్నది.

సూరత్ జిల్లా ఇర్డోలీతాలూకాలో తండ్రి చానియారామాను హత్యచేసిన భూలాచానియాను పోలీసులు అరెస్టు చేశారు. గృహ కలహంలో అతడి చర్యకు పూనుకొన్నాడు.

వ్యారా తాలూకా కటస్వాన్‌కు చెందిన గామనాపియా అనే వాడు తన భార్య శీలాన్ని శంకించి ఎవరికో పుట్టిందని అనుమానించిన శిశువును చంపివేశాడు.

బాయి కవిత అనే తన భార్యను హత్య చేసిన రాంధాన్ కిశాభాయి అనే బాజిపూరవానికి సూరత్ సెషన్స్ జడ్జి మరణ శిక్షను విధించాడు. గృహ కలహంలో అతడు ముందు ఆత్మహత్యకు ప్రయత్నించి శరీరం కాలగా ఆసుపత్రిలో చేర్చబడినాడు-ఆసుపత్రినుండి వచ్చి భార్య ఉన్నచోటకు వెళ్ళి ఆమెకు చంపాడు.

పంజాబ్‌లోని పాటలాలోని బాలికల ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ జ్ఞాన్‌సింగ్ బగల్‌సింగ్ తన పాఠశాలలో చదువుతున్న ఒక బాలికను అపహరించి ఆమెను బలవంతంగా చెరిచాడనే నేరంపై అరెస్టు చేయబడినాడు అతడాబాలికను బొంబాయి తీసుకొని వెళ్ళాడు. పంజాబ్ పోలీసుల కోరికపై బొంబాయిలో ఆ బాలికను విడిపించి, అతనిని అరెస్టుచేయడం జరిగింది. జ్ఞాన్‌సింగ్‌ను ప్రెసిడెన్సీ మెజిస్ట్రేట్ హెచ్. జె బినాయ్ ముందు హాజరుపరచగా రు. 2,000 జామీనుపై విడుదల చేయబడినాడు. [టి.ఐ]

సహకార్యవర్తలు

గుజ్జా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, అక్టో 25

ధరలు. పల్లాఒక్కంటికి

పొడ్డుబియ్యం	54-8-0 58-0-0
నెంబర్లు	58-0-0 61-8-0
సాంబర్లు	66-0-0 70-0-0
నూకలు	343-0-0 4-0-0
వరంగల్ సాం॥	68-0-0 72 0-0
కందులు పెద్దవి	68-0-0 71-0-0
కందులు చిన్నవి	62-0-0 66-0-0
మినుములు	52-0-0 54-0-0
పెసగలు	59-0-0
తెల్లం	42-0-0 50-0-0
పెసర్లు కొ॥	58-8-0 68-0-0
తెల్లజొన్నలు	41-8-0 42 8-0
పచ్చ జొన్నలు	32-0-0 34-0-0
మిరపకాయలు	190-0-0 260-0-0
పసుపు	58-0-0 60-0-0
వుల్లిగడ్డ కొ॥	15-0-0 26-0-0
రింతపండు కొ॥	65-0-0 80-0-0
తెల్లనువ్వులు	100-0-0 115-0-0
బోధన్ శక్కర	(సం॥18) 1 5 8-
పెద్దకందిపప్పు	92-0-0 95-0-0
చిన్నకందిపప్పు	85-0-0 90-0-0
సెనగపప్పు	72-0-0 75-0-0
పెసరపప్పు	90-0-0 92-0-0
మినుపపప్పు	72-0-0
రంకపిండి	73-0-0 74-0-0
ఆముదాలు	68-0-0 69-8-0
13 శ్రేష్ఠ మిరపగి	
అల్లం	6-8 0 7-0-0
యెల్లిగడ్డ	11 8-0 13-8-0
పల్లుకూరె	17-10-0
అల్లము	5-14-0 6-8-0
యేర్రనువ్వులు	86-4-0
ఇలాతి కాయచిన్నది	52-0-0 63-4-0

కొప్రధారము యీరోజు యినుదరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4890

హైదరాబాదు, అక్టోబరు 25

బంగారం	110-14-0
ఆశోక్ చీపులు	111-4-0
నవరసు	72-0-0
వెండి 100 కి	187-0-0
చిల్లర తు. 1-8	1-14-8

జాతీయగీతం పాడిన ప్రధాని నెహ్రూ

అంబర్ చరఖా ప్రదర్శనంలో

హైదరాబాద్, అక్టోబర్ 25

నేటి రాత్రి వివేకవర్ధినీ కళాశాల ఆవరణలో జరిగిన అంబర్ చరఖా ప్రదర్శనం సందర్భంగా ప్రధాని నెహ్రూ, తదితర దేశ నాయకులు జాతీయ గీతం పాడారు

అంబర్ చరఖా ప్రదర్శనం ముగియడంతోనే నెహ్రూ జాతీయ గీతం పాడేవారితో కలిశారు. వెంటనే కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, యితర రాష్ట్రాల మంత్రులు కలిశారు.

ప్రదర్శనం చూసిన తరువాత నెహ్రూ ప్రసంగిస్తూ దేశాభివృద్ధికి కుటీర, లఘు పరిశ్రమలు అత్యవసరమన్నారు పేద ప్రజల ఆర్థిక పరిస్థితుల్ని బాగుపర్చడంలో అంబర్ చరఖా ఎక్కువగా తోడ్పడగలదన్నారు. పరస్పర సహాయం మంచిదేగాని స్వయంసహాయం ఉత్తమమయినదన్నారు. ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకొని ఎవరి జీవనానికి వారు సంపాదించుకోవాలని నెహ్రూ విజ్ఞప్తి చేశారు

హైదరాబాదు ఖాదీసమితి ఆధ్వర్యంలో 1500 మంది స్త్రీలు అంబర్ చరఖా ప్రదర్శనంకావించారు. సమితి అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థ ప్రభృతులు నెహ్రూకు స్వాగతము చెప్పారు. ధేబర్, పంత్ ప్రభృతులు అంతా యిందు పాల్గొన్నారు

ప్లాట్ల అమ్మకము

చిక్కడపల్లి బస్తీలో ప్లాట్లు అమ్మకమునకు గలవు

సంప్రదించండి:

మీర్ ముస్తఫాలీ

3-2-273 కాచిగూడ

హైదరాబాద్.

సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకం ప్రకటన

1890 వ సంవత్సరపు ఇండియన్ రైల్వేలఆక్టు IX యొక్క 55 మరియు 56 సెక్షనుల నిబంధనల ననుసరించి గాజుసామాను లోహసామాగ్రి వివిధములైన ఇతరసామాన్లు మున్నగు అనవసరవస్తువులు, ప్రవేశపెట్ట బడిన సామాను సికింద్రాబాద్ గూడ్సు షెడ్డువద్ద 9 వ నవంబర్ 1958 ఆదివారము ఉదయం 10 గంటలకు బహిరంగ వేలములో విక్రయింపబడును.

సొమ్ము చెల్లించే నిబంధనలు:- వేలంప్రదేశమున నగదు చెల్లించవలెను సరియైన మొత్తము నే చెల్లించవలెను గాని హెచ్చు మొత్తమునోట్లు అంగీకరించబడవు.

వేలమునకు పెట్టబడిన వస్తువుల సరియైన నాణ్యము, తరగతి, సముదాయములపై రైల్వే అధికారవర్గము ఏవిధమైన బాధ్యత వహించదు. వేలమునకు పెట్టబడిన వస్తువులలో పేటనైనను నిలిపియుంచే హక్కు రైల్వేఅధికారులు కలిగియున్నారు వేలమునకు పెట్టబడిన వస్తువుల జాబితా అచ్చు ప్రతులు వేలం తేదీకి ఒక వారము ముందునుంచి ఈ క్రింద పేర్కొనబడిన సేషనులనుండి పొందవచ్చును.

1. క్లర్కు ఇన్‌ఛార్జి అన్‌క్లెయిమ్డ్ గూడ్స్ మరియు పార్సిల్స్ ఆఫీసు సికింద్రాబాద్.
2 హెడ్ పార్సిల్ క్లర్కు సికిందాబాద్.
3 డి, గుడ్స్ ఇన్‌స్పెక్టర్ సికింద్రాబాద్.
4. చీఫ్ గుడ్స్ క్లర్కు హైదరాబాద్.
5. క్లర్కు ఇన్‌చార్జ్, హైదరాబాద్ సిటీబుకింగ్ ఆఫీసు మదీనా బిల్డింగ్స్ హైదరాబాద్.
6 స్టేషన్ మాస్టర్లు (ఎ) హైదరాబాద్ (బి) కాచిగూడ (సి) బొలారమ్.

వేలమునకుసంబంధించిన పూర్తి వివరములు క్లెయిమ్సుసూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే మెట్టుగూడా, సికింద్రాబాద్-(దక్కన్) వారినుండి కూడ పొందవచ్చును: వేలంవస్తువులు తనిఖి నిమిత్తము 8 వ నవంబరు 1958 తేదీని ఉదయం గం॥ 11 నుంచి సాయంత్రం గం॥ 5 వరకు బహిరంగపరచబడును.

(సం. మెహిదీఅలీ)

క్లెయిమ్స్ సూపరింటెండెంట్

సికింద్రాబాద్

తి/ 22-10-1958

హైదరాబాద్‌కు రాక

మరియొక పర్యాయము రాక మీ బాధా నివారణకొఱకు సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత ఔషధము

"నవరత్నకల్ప"

కనిపెట్టినవారు

హైదరాబాదు, తిరుగుప్రయాణములో) నందు ప్రతి నెల 27 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30 వరకు.

28 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.

తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్.

(ఫోన్: 5591) నందు కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

గుండెజబ్బు, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, లుకోడర్మా, బోదకాళ్లు, ఉబ్బసము, మొలలు, అతిమరుపు, హిస్టీరియ, అతిమూత్ర వ్యాధి, మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు "నవరత్నకల్ప" వాడండి.

Navaratna Kalpa Pharmacy Julundur City (India)

ప్రకటన

సమస్త జనులకు తెలియపర్చడమేమనగా నా కొమారుడగు శనిగల భీమయ్య పరిపూర్ణయను బోగముదానివలలో పడి నా పేర వుండబడు చరస్థిరాస్తులు, వ. భార్య పేర వుండబడు చరస్థిరాస్తులు నేను నివసించు ఇల్లు నెం॥ (1-5-24) నా కోడలు నివసించు ఇల్లు నెం॥ (1-5-23) వేరే ఇల్లు నెం॥ (1-5-26) వ పౌరోహితము అన్యాక్రాంతము చేయుటకు సిద్ధము వున్నట్లు వాని ప్రవర్తననుండి తెలియగా, చట్టమనుసరించి, డివిజన్ సిద్దిపేటలో కేసు నడుపుచున్నాము. కావున పై చరస్థిరాస్తులు నా అనుమతిలేనిది కరీను, వ గిరివి పెట్టుకున్నయడల చెల్లనేరవు. అట్టినష్టము వారే భరించవలసివచ్చును.

ఇట్లు

వెంకమ్మ

భర్త రాజయ్య

నివాసము సిద్దిపేట.

అక్టోబర్ 27 సోమవారము నుండి 30 గురువారముల్వరకు ప్రతిరోజు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

"దొంగరాముడు"

(తెలుగు)

తా॥ సావిత్రి, నాగేశ్వరరావు. ఆర్. నాగేశ్వరరావు-

దర్శకత్వం: కె. వి. రెడ్డి.

దీపక్ మహల్

హైద్రాబాద్.

(ఫోన్ నెం. 2697)

(తగ్గింపు రేట్లు)

సవరణ

అక్టోబర్ 25 వ తేదీ గోలకొండ పత్రిక 6 వ పేజీ కార్తవరాయని కథలో ప్రభాత్ మొదట వారపు మొత్తము రు. 13.735-90 అని పొరపాటుగా ప్రచురింపబడినది కావున దానిని రు. 13.935-90 గా చదువుకోగలరని పాఠకులకు మనవి.

మీ గృహములు, కార్యాలయములను

ఉత్తరప్రదేశ్ చేతిపనులతో అందముగా అలంకరించండి

అందమైన పనితనమునకు, శోభావంతమునకు వారు శతాబ్దముల నుండి పేరొందియున్నారు.

బహూకరణ వస్తువులు, కార్పెట్లు. రగ్గులు, కర్టిన్ వస్తువులు మున్నగువాటికి

దయచేయండి

గవర్నమెంట్ యు. పి. హ్యాండిక్రాఫ్ట్సు

షోరూమ్

A-A.) అబిడ్‌రోడ్, ఫోన్: (5708) హైదరాబాద్.

ఇండియన్ డ్యాన్సు బ్యాలెట్ ఆఫ్ బాంబేవారు సమర్పించు అద్భుత నృత్య, నాటక, సంగీతకార్యక్రమము.

1958 అక్టోబర్ 27 సోమవారము నుండి 30 వ తేదీ వరకు ప్రతిరోజు 2 ప్రదర్శనలు సా॥ 6-30 మరియు 9-30 గం॥ ప్రకాశంహాల్ గాంధిభవన్ థియేటర్, ముకరంజాహిరోడ్ హైద్రాబాద్-(దక్కన్)

ప్రొడ్యూసర్:- శ్రీమతి హేమసవ్పు,
డైరెక్టర్: ఎస్. కె. శెట్టి (అంతరాతీయ ఖ్యాతి)
అసిస్టెంట్:- శ్రీమతి ఉమాశెట్టి & పార్టీ.
సంగీత దర్శకుడు:- జమాల్ సేన్ (న్యూ థియేటర్స్ ఖ్యాతి)
ప్లేబ్యాక్ గాయకులు:- తలత్ మహమ్మద్, ముఖేష్.
నృత్య దర్శకులు:- సత్యనారాయణ (ఆర్. కె. ఫిలిమ్స్)
"హేమంత్ కుమార్" చలనచిత్రరంగమునకు ప్రఖ్యాత సంగీత దర్శకుడు కూడా ఈ కార్యక్రమములో పాల్గొనెదరు.

టికెట్లు దొరుకు ప్రదేశములు

ప్రిన్సస్టోర్స్: మొదలియార్ & కంపెని, తాజ్‌మహల్ హోటల్ అబిడ్‌రోడ్, న్యూ మైసూర్ కేఫ్, స్టేషన్‌రోడ్.

ప్రవేశ రుసుము:- రు. 10/-, 7/-, 5/-, 3/-, మరియు 1-50 న. పై.

చీఫ్ ఆర్గనైజర్:- చిత్రనటుడు: శ్రీ సవ్పు.
మరియు శ్రీమతి సవ్పు.

(Modean Publicty)

ఎన్నుకోండి!

* అందము. * ఆకర్షణ. * తగినసైజు. * సరసమైన ధర.

రామ్ డ్రెసెస్

సుల్తాన్ బజార్, హైదరాబాద్.

తయారుచేయువారు:- ఎస్. బి. రామ్ & సన్స్

టుబాకోబజార్, సికింద్రాబాద్. ఫోన్: 5761.

ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని ముఖ్య పట్టణములలో ఏజంట్లు గలరు.

(A. A.)

విజయవంతమైన 4 వ సంయుక్త వారము

జంటనగరముల ప్రేక్షకులకు తిరనాళ్లు.

ఆర్.ఆర్. పిక్చర్సువారి

కార్తవరాయనికథ

డైరెక్షన్....రామన్న

తారాగణము:- ఎన్. టి. రామారావు, సావిత్రి, గిరిజ, రమణారెడ్డి, బాలసరస్వతి, ముక్కామల, కన్నాంబ, ఇ. వి. సరోజ.

ప్రభాత్ దాదర్. అలంకార్ సికింద్రాబాద్. లక్ష్మి వరంగల్.

నేడు 3 ఆటలు:- 3-30, 6-0, 9-30 గం॥

గమనిక: ప్రేక్షకులు క్రిక్కిరిసి పోవుచుండుటవల్ల సా॥ 2-30 గం॥ మ్యాటినీ ఆటను నవంబర్ 2 వ తేదీ వరకు పొడిగించనైనది.

కర్నాటక్ ఫిలిమ్స్ విడుదల.

Trupix.

దీపావళికొరకు!

బెంగుళూరు, బనారస్, గద్వాల్, కంచి, ఇచల్‌కరంజి, పాపూర్

చీరెలు

బ్లౌజుపీసులు, చేనేత మరియు మిల్లు వస్త్రములకు

దయచేయండి

నీలకంఠం బాలకిష్టయ్య

సుల్తాన్‌బజార్ (కోఠి గేటు ఎదుట), హైద్రాబాద్.

నవీన స్టాకు గల నూతన పాపు.

(A. A)

3 వ సంయుక్త వారం,

మీకు మీ కుటుంబములకు తగిన ఉత్తమ కథావస్తువు.

ఫిలిమ్‌స్థాన్ వారి

* సంస్కార్ *

తా॥ అమిత, అనంత్‌కుమార్, రంజన్, కీ॥ శే॥ యాకుబ్, లీలామిశ్ర, బద్రిప్రసాద్, రణ్‌ధీర్, రాజ్‌కిషోర్.

సంగీతం: అనిల్ బిశ్వాస్.

దర్శకత్వం: చతుర్భుజ్ దేశాయ్.

దిల్‌షాద్

హైద్రాబాద్.

ఆటలు: సా॥ 3-30, 6-30, 9-30 గం॥

రేడియో సిలోన్ నుండి ఆదివారం ఉ॥ 11-15 గం॥ మరియు గురువారం సా॥ 7-30 గం॥ కథ, పాటలు వినండి.

(Cima) ఫిలిమ్‌స్థాన్ సడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M.A for the Golkond Publication Ltd at the Golkonda Press Hyderabad (A.P.)